నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం | జనవరి 22, 2025 | www.navatelangana.com

సంక్షోభంలోకి వ్యవసాయం

- ఏఐకేఎస్ కలకత్తా సభలో జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ మిర్యాలగూడ

మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చాక వ్యవసాయం సంక్షోభంలోకి పడిపోయిందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ సమావేశాలు కలకత్తాలో జరుగుతుండగా అందులో పాల్గొని రాష్ట్ర వ్యవసాయ రంగంపై వివరించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని మోడీ సర్కారు ప్రయత్నిస్తుందని మోడీ విధానాలకు వ్యతిరేకంగా రైతుల దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నారని చెప్పారు. రైతులకు ఇచ్చే సబ్సిడీలో కూడా కోత పెడుతూ కార్పొరేట్లకు రాయతీలు ఇస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి వ్యవసాయ రంగం ఏ విధంగా ఉందో వివరించారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

డాక్టర్ రాపోలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్, మలక్‌పేట సహకారంతో ఈ నెల 22న శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ ఆవరణలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహి స్తున్నట్లు ఆ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ రాపోలు రఘునందన్, డాక్టర్ ఆర్ మంజుల తెలిపారు. మంగళవారం వారు విలేకర్లతో మా ట్లాడుతూ ఈ శిబిరంలో మహిళలకు, పురు షులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. రక్తహీనత, రక్తపోటు నిర్ధారణ, షుగర్ వ్యాధి, థైరాయిడ్ సమస్యలు, ఎముకల సాంద్రత, గుండె సమస్యలు, గర్భకోశ క్యాన్సర్ కనుగొనే పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాబితాలో పేరు లేని వారు ఆందోళన చెందొద్దు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభలలో తిరిగి ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు అలాగే గ్రామసభలలో దరఖాస్తులు సమర్పించలేకపోయిన వారు ఎంపీడీవో,మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు గ్రామ/ వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం .మంగళవారం ప్రారంభించినట్లు చెప్పారు ఈ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు ఉద్దేశించి ప్రారంభమైన గ్రామసభలలో భాగంగా, ఆమె నల్గొండ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు (పానగల్లు)లో నిర్వహించిన వార్డు సభకు హాజరయ్యారు. వార్డు సభ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించడమే కాకుండా ఆయా పథకాల కింద లబ్ధిదారులనుండి నూతన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత వారం క్రితం నుండి ఆయా పథకాల కింద లబ్ధిదారుల ఎంపికకు నిర్వహించిన సర్వేలో అర్హత ఉన్న వారి పేర్లను జిల్లా వ్యాప్తంగా గ్రామ,వార్డు సభల్లో చదివి వినిపిస్తున్నట్లు తెలిపారు. గతంలో దరఖాస్తులు ఇచ్చి,జాబితాలో పేర్లు రానివారు ఇప్పుడు దరఖాస్తులు ఇవ్వవచ్చని ఆమె స్పష్టం చేశారు. ఆయా పథకాల కింద అర్హులు తప్పిపోకుండా అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి లబ్ధి కలిగించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.ఆయా పథకాలకు నూతనంగా సమర్పించే దరఖాస్తులను పకడ్బందీగా రిజిస్టర్లో నమోదు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పునరుద్ఘాటించారు. ఆయా పథకాలకు సంబంధించి ప్రజలకు ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే సంబంధిత ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్లను సంప్రదించవచ్చని తెలిపారు. గ్రామసభలో ఆమోదం పొందిన జాబితాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ సైతం చేయిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఈ గ్రామ సభలోనల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పేర్లు లేవని అయోమయం వద్దు

ప్రజా పాలన గ్రామసభలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితాలలోని పేర్లపై తలెత్తుతున్న అయోమయాన్ని తొలగిస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టతనిచ్చారు.ఆయా పథకాల కింద గతంలో చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా వచ్చిన జాబితాను మాత్రమే గ్రామసభలలో చదివి వినిపించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. జాబితాలో ఎవరి పేర్లయినా రానట్లయితే కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వం అలాంటివారి కోసం ప్రత్యేకంగా గ్రామసభలలోనే తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని, వెసులుబాటును కల్పించిందని తెలిపారు. ఒకవేళ గ్రామ సభలలో కూడా దరఖాస్తు సమర్పించలేకపోతే ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపాలిటీలలో అయితే మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ- సేవ కేంద్రాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు దరఖాస్తులను సమర్పించవచ్చని ఆమె పునరుద్ఘాటించారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో కొన్నిచోట్ల కొంతమంది వారి పేర్లు జాబితాలో లేవని, జాబితా సరిగా లేదంటూ పేర్కొన్న దృష్ట్యా ఆమె పై వివరణ ఇచ్చారు. పైపథకాలకు వచ్చిన దరఖాస్తులలో నుండి చదివిన పేర్లు మాత్రమేనని, ఎట్టి పరిస్థితులలో అనర్హులు జాబితాలో ఉండరని, అలాగే అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. జాబితాలలో పేర్లు లేని వారందరూ తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కల్లూరి యాదగిరి ఆశయ సాధన కోసం పని చేయాలి

- ఎల్లారెడ్డిగూడెం లో యాదగిరి చిత్రపటానికి నివాళులు
- మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఉద్యమ సారధి, పేద బడుగుల, బలహీనవర్గాల ఆశాజ్యోతిగా సేవలందించిన మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ పని చేయాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గల కల్లూరి యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కల్లూరి యాదగిరి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరి యాదగిరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కల్లూరి యాదగిరి జీవితంలో ప్రజల కోసం తపన పడ్డారని, ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా సర్పంచుగా, ఎంపీటీసీగా సేవలందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కల్లూరు యాదగిరి సర్పంచ్‌గా ప్రజాసమస్యలను నిత్యం దృష్టికి తీసుకొచ్చి పరి ష్కరించుకునే వారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, కుమ్మరి శంకర్,బీఆర్ఎస్ నాయకులు బత్తుల అనంతరెడ్డి,రేగట్టే నారాయణరెడ్డి, దండు రవి, నాగరాజు, సైదులు, పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమపథకాలు అందిస్తాం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



అర్హులైన పేదలందరికీ సంక్షేమపథకాలు అందిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నడిగూడెం, ఓగోడు, నోముల, గోరింకలపల్లి, మోదినిగూడెం గ్రామాలలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇవ్వ లేదన్నారు. ఇండ్ల విషయంలో స్వయంగా పరిశీలించిన తర్వాతనే అర్హత ఉన్న వారికి అంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో చం ద్రశేఖర్, తహసీల్దార్ ఎస్‌కె. జమీరుద్దీన్, మున్సిపల్ చైర్ పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కేతేపల్లి: అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండలకేంద్రంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేండ్లకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక ఇండ్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక ఏడాది కాలంలోనే ఐదు గ్యారంటీలను, రైతురుణమాఫీ అమలు చేసి నిరూ పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల, మండల ప్రత్యేకఅధికారి జే.హరీష్, తహసీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బయ్యా ముత్తయ్య వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

23 నుండి 31 వరకు కలెక్టరేట్ల ఎదుట నిరసనలు

నవతెలంగాణ-క్లాక్‌టవర్



చేనేత పవర్‌లూమ్ కార్మికుల వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం కోసం ఈ నెల 23నుండి 31వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు నిర్వ హించనున్న నిరసనలను జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమురయ్య భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. చేనేత పవర్‌లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా 23 నుండి 31 వరకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు నిరసన కార్యక్రమాలలో భాగంగా జనవరి 23న నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు.చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం చేనేత బోర్డు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పవర్లూమ్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ పవర్‌లూమ్ సంక్షేమ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.కార్మికున్ని యజమానిగా చేసే వర్కర్ టు ఓనర్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని, చేనేత, పవర్‌లూమ్ కార్మికుడికి రూ.5లక్షల పెట్టుబడిసాయం అందించాలని కోరారు. ఇండ్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలని చేనేత సహకారసంఘాల్లో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి నిధులు విడుదల చేయాలనికోరారు. లక్ష రూపాయల వరకు చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు రుణమాఫీ చేయాలని, అర్హులైన కార్మికులందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఈ ధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జరిగే పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, అధ్యక్షులు గంజి నాగరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, నాయకులు కర్నాటి శ్రీరంగం, సురపల్లి భద్రయ్య, రాపోలు వెంకన్న, గడ్డం దశరథ , తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అవగాహనా మాసోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని శిష్య పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహనా మాసోత్సవ సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంవీఐ ఎల్.వీరస్వామి పాల్గొని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న స్థలాల వద్ద ఓవర్‌టేక్ చేయకూడదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలను రెడ్, గ్రీన్, యెల్లో లైట్స్‌ను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వాహనాలను నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. రోడ్డును దాటేప్పుడు జీబ్రా క్రాసింగ్‌ను పాటించాలని, రోడ్లను క్రీడా మైదానాలుగా వాడవద్దని, అనివార్య ప్రమాదాలకు తావు ఇవ్వవద్దని సూచించారు. 18 సంవత్సరాలు నిండని విద్యార్థులు ద్విచక్ర వామనాలు నడపవద్దని, అలా నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, 1వ వార్డు కౌన్సిలర్ శాగ జయలక్ష్మిజలంధర్‌రెడ్డి, శిష్య, సెయింట్‌జాన్స్ పాఠశాలల చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్దిదారుల జాబితా

- జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవూర



లబ్ధిదారులు జాబితా పారదర్శకంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామసభలపై నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని కోరారు. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12,000 వేల రూపాయలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం కొరకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయాన్ని ఈ నెల 26వ తేదీ నుండి అందించడానికి ప్రభుత్వం నిర్ణయించబడిందని తెలిపారు. రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి, అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామ సభకు హాజరుకాలేనివారు మండల కేంద్రంలో ప్రజాపాలన సేవా కేంద్రాలలో కూడా దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు. వాటిని కూడా పరిశీలించి తరువాత అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయబడతాయని అన్నారు. గత గ్రామసభలో గ్రామంలో ఇండ్లు లేని వారినుంచి దరఖాస్తులు స్వీకరించారని అట్టి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని అన్నారు. 40 ఏళ్ల లోపు యువవితంతువులు, పారిశుద్ధ్య కార్మికులు. అంగవైకల్యం కలవారు, భూమి లేని నిరుపేదలు, ట్రాన్స్ జెండర్స్‌లను ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్,తహసీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ సుధీర్ కుమార్, ఏఓ సందీప్ కుమార్, అర్ డబ్ల్యూఏఈ దీక్షిత్ కుమార్, ఆర్ఐ హబీబ్, సూపరెండెంట్ హఫీజ్ ఖాన్,పంకజ్ రెడ్డీ, కార్యదర్శులు శ్యామ్ సుందర్ రెడ్డీ, నాగిరెడ్డి, ముంతాజ్, రవీందర్ రెడ్డీ, కార్తీక్ రెడ్డీ పాల్గొన్నారు.

యంగ్ ఇండియా కే బోల్ సీజన్ -5 కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జిల్లా పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో అఖిల భారత యువజన కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన'యంగ్ ఇండియా కే బోల్' కార్యక్రమం సీజన్ 5కి సంబంధించిన కరపత్రాన్ని యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి తిరుగుడు రవియాదవ్‌తో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరే విధంగా కృషి చేయాలని కోరారు.కష్టపడి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మాదాసు విజయ్, షరీఫ్, మేడి రమేష్, మేడబోయిన అభి, మేడి మనోజ్ కుమార్, శివశంకర్, సతీష్, రియాజ్, చల్లా ఉదయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

నవతెలంగాణ-చింతపల్లి



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, నిరంతరం ప్రజలకు సేవలందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం ఆర్ఎఫ్ చెక్రు, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం లోని 107 మంది బాధితులకు రూ.40 లక్షల 13వేల విలువైన సీఎం సహాయ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం సహాయ నిధి ద్వారా అనేక నిరుపేద పేద కుటుంబాలు మేలు చేకూర్తుందని వారు వారు పేర్కొన్నారు. నిరుపేదల అవసరాలను గుర్తించి తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం తెలంగాణ రాష్ట్రంలోని ప్రత్యేకమైన సహాయ విధానం అన్నారు. నేటి నుండి జరిగే గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాన్ని నిరుపేదలకు అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల నాయకులు మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మా ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరి నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంగిరేకుల నాగభూషణం, తేదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి దాసరి శ్రీనివాస్ యాదవ్, గుండ్లపల్లి నర్సిరెడ్డి, పలు గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో మొత్తం 257 దరఖాస్తులు

నవతెలంగాణ-చిట్యాల

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డుల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై నిర్వహించిన వార్డు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ కరెంట్,రైతు రుణమాఫీ లాంటి హామీలు, అమలు చేసిందన్నారు.లిస్టులో పేరు రాని వారు, తఇంతకుముందు దరఖాస్తులు పెట్టని వారు పెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్,కాంగ్రెస్ నాయకులు కె.రాంరెడ్డి, గాలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ'

నవతెలంగాణ-చండూరు

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అయినందున గ్రామ సభల్లో ఎవరు, ఎందుకోసం దరఖాస్తు చేసినా సిబ్బంది స్వీకరించాలని మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ తెలిపారు. మంగళవారం గొల్లగూడెం, జోగిగూడెం, బంగారిగడ్డ, పుల్లెంల, కమ్మ గూడెం,తాస్కానిక్ గూడెం గ్రామాలలో గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని బంగారుగడ్డ, గట్టుప్పల మండల కేంద్రంలో జరిగిన గ్రామసభల్లో ప్రత్యేక అధికారి పాల్గొని మాట్లాడారు ప్రభుత్వం అందిస్తున్న 4 సంక్షేమ పథకాలు నిజ మైన లబ్ధిదారులకు అందేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అందించనున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రతి పేదవాడి గడపకు అందేలా చూడాలని కోరారు. ఎంపిక ప్రక్రియలో రాజ కీయ నాయకుల ఒత్తిళ్లకు తలఒగ్గకుండా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియజర గాలని ఆదేశించారు. రాజకీయాలు కుల, మతాలకతీతంగా ప్రతి నిరుపేదకు పథకం ద్వారా లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పక్కాగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామ్ రెడ్డి, తాసిల్దార్ దశరథ, డిప్యూటీ తాసిల్దార్ నిర్మల, ఏపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.



జోగిగూడెం గ్రామంలో లబ్ధిదారుల ఆందోళన

మండలంలోని జోగిగూడెం మున్సిపల్ పరిధిలోని లక్కినేనిగూడెం గ్రామంలో తమ పేరు రేషన్ కార్డులో, ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో పేరు లేదని లబ్ధిదారులు మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆందోళన చేపట్టారు. కొంతమంది తమకు ఎలాంటి భూమి లేదని, భూమున్నవాళ్లకు సైతం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వచ్చాయని, అధికారులు, రాజకీయ నాయకులు వైఫల్యం వల్ల తమకు రాలేదంటూ గ్రామసభలో ఆందోళన చేపట్టారు.

చండూరు మున్సిపల్ కేంద్రంలోనూ 1,2,3 వార్డులో గ్రామసభ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లిస్టు గ్రామసభలో వెల్లడించారు. పేరు రాణి వారి నుండి దరఖాస్తు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, వార్డ్ ఆఫీసర్ ఏఈవోలు పాల్గొన్నారు.


25నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 25నుంచి సంగారెడ్డిలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కే భషీర్ పార్టీ శ్రేణులకు పిలువు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఈ మహా సభలకు బారీస్తాయిలో పార్టీ కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి తరిరామకృష్ణ,కమిటీ సభ్యులు తెల్పాటిసైదులు, సత్యనారాయణ, ఎస్కే మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో గందరగోళం

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని రాంరెడ్డి పల్లి, శివన్నగూడ, మర్రిగూడ ఎరగండ్లపల్లి, లెంకలపల్లి గ్రామాలలో మంగళవారం ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికపై అధికారులు గ్రామసభలు నిర్వహించారు. లబ్ధిదారుల జాబితాను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా తమ ఇష్టానుసారంగా నమోదు చేశారని జనం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లెంకలపల్లి, శివన్నగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అర్హులైన వారి పేర్లు లేవని ఎంపీడీవో ముందరే ప్రజలు లబ్ధిదారుల లిస్టులను చింపి పడేశారు. ఏ ప్రాతిపదికన లబ్ధిదారుల జాబితాను రూపొందించారని జనం అధికారులను నిలదీయగా అధికారులు తమకు తెలియదని సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉందని వారన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారుల జాబితాను నమోదు చేసే అధికారులే తమకు తెలియదని సమాధానం చెప్పడంతో జనం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా పాలనలో పథకాలు అర్హులకు అందకుండా పక్కదారి పడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్న అధికారులు పూర్తిస్థాయిలో డేటా ఎంట్రీ చేయలేదని ఏదో తూతూ మంత్రంగా డేటా ఎంట్రీ నమోదు ప్రక్రియ పూర్తి చేశారని పలు గ్రామాల ప్రజలు పేర్కొన్నారు.శివన్నగూడ గ్రామంలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులు, లెంకలపల్లి గ్రామంలో ఎంపీడీవో జెసి మున్నయ్య ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభల ఏ ప్రాతిపదికన లబ్ధిదారుల జాబితా రూపొందించారని జనం వారిని నిలదీశారు. లబ్ధిదారుల జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని మరలా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు సర్ది చెప్పడంతో పలువురు మరల దరఖాస్తు ఫారాలు నింపి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో హేమలత,ఎంఈఓ శ్రీనివాస్, ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

6 గ్యారంటీలను అమలు చేయాలి

- బీఆర్ఎస్ మండల నాయకులు ఎలిమినేటి వెంకట్ ద్రావిడ్

నవతెలంగాణ-డిండి

అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని బీఆర్ఎస్ డిండి మండల నాయకులు ఎలిమినేటి వెంకట్ ద్రావిడ్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, చేయూత పింఛన్లు, మహాలక్ష్మీ యువ వికాసం హామీలను అమలు చేయాలన్నారు. రాబోయే సర్పంచ్ ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ ఎన్నికల కోసం ప్రజలను మోసం చేసే విధంగా ఇందిరమ్మ ఇళ్లలో, రేషన్ కార్డుల పంపిణీ లో మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ఎలక్షన్లలో ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండి ఆరు గ్యారెంటీల పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్,బీఆర్ఎస్ బాహాబాహి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో బీఆర్ఎస్ రైతు మహాధర్నా ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బందితో సోమవారం రాత్రికి రాత్రి తొలగి స్తున్న విషయం తెలుసుకున్న కంచర్ల భూపాల్ రెడ్డి మాజీ శాసనసభ్యులు నల్గొండ మంగళవారం 10 గంటలకు బీఆర్ఎస్ కార్యకర్తలతో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు కమిషనర్ స్పం దించకపోవడం వలన కమిషనర్ కార్యాలయంలోకి పోయి ధర్నా నిర్వహించారు. కమిషనర్ వచ్చేంతవరకు ఇక్కడనే ధర్నా చేస్తామని తెలిపారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మీరు కమిషనర్ కార్యాలయంలో ధర్నా చేయొద్దు ..కమిషనర్ కార్యాలయం బయట ధర్నా చేసుకోండని చెప్పడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నువ్వా ..నేనా అన్నచందంగా మారింది పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గీయులను సముదాయించారు. కంచర్ల భూపాల్‌రెడ్డిని, బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, గోపి, జమాల్‌ఖాద్రి ఉన్నారు.

బడీడు పిల్లలను బడికి పంపాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బడి ఈడు పిల్లలు బడి బయట తిరగకుండా బడికి పంపాలని ఉపాధ్యాయులు జామిన్ హుస్సేన్, శివశంకర్లు అన్నారు. జిల్లా, మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మంగళవారం గుమ్మడవెల్లి గ్రామంలో బడి ఈడు ఉన్న పిల్లలు బడికి పోకుండా గ్రామంలో ఉన్న పిల్లలను గుర్తించి పిల్లల తల్లిదండ్రులకు చదువుపై అవగాహన కల్పించారు. తమ పిల్లలను బడికి పంపిన ట్లయితే వారి భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారుతుందని పిల్లలను వృధాగా వదిలేయకుండా బాధ్యతతో పిల్లలను బడికి పంపాలని కోరారు.

గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-డిండి

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 5, 6, 7, 8, 9వ తరగతిలో ప్రవేశం పొందుటకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల డిండి ప్రిన్సిపల్ శిరీష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశపరీక్షకు రూ.100 చెల్లించి ఫిబ్రవరి 1వ తేదీలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6,7,8,9వ తరగతిలో మిగిలిపోయిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరము 4వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులలో 5వ తరగతి ప్రవేశానికి కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ ఫోటోతో పాటు బోనఫైడ్ సర్టిఫికెట్‌తో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థి సంతకం, బర్త్ సర్టిఫికెట్ జతపరచాలని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే ఉచిత విద్య, భోజన సదుపాయం, మెనూ, పుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫామ్, కాస్మోటిక్ సదుపాయాలు సమకూర్చుతామన్నారు. దరఖాస్తుని ఆన్లైన్లో మాత్రమే చేసుకోవాలని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | జనవరి 22, 2025 | www.navatelangana.com

గ్రామసభల ద్వారా అర్హులైన లబ్దిదారుల ఎంపిక

- జాయింట్ కలెక్టర్ రాంబాబు



నవతెలంగాణ-మద్దిరాల

ప్రజా పాలన గ్రామ సభలు ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేస్తామని జాయింట్ కలెక్టర్ రాంబాబు తెలిపారు. మంగళవారం మండలంలోని కుక్కడంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అమీన్ సింగ్ అధికారులు ఆర్ఐ వహీద్, అనుష అఖిల్, నాగయ్య, తేజ శ్రీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కిష్టయ్య మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు

- ఎమ్మెల్యే మందుల సామేలు



నవతెలంగాణ-అర్వపల్లి

కాంగ్రెస్ పార్టీ నాయకులు సుతారపు కిష్టయ్య మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. జాజిరెడ్డిగూడెం నివాసంలో భౌతికకాయాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. పరామర్శించిన మాజీ జెడ్పిటిసి మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సుతారపు కిష్టయ్య మృతి చెందారు . మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబీకులను పరామర్శించారు ఆయన వెంట, మాజీ సర్పంచ్ మొరిశెట్టి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-తుంగతుర్తి

పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలే శరణ్యం అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మంగళవారం తుంగతుర్తి డివిజన్ కేంద్రంలో ఇంటింటా సీపీఐ(ఎం) కార్యక్రమంలో పాల్గొని ప్రజలు చెబుతున్న సమస్యలను విని మాట్లాడారు. ఈ మేరకు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలోదొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ మోసపూరితమైన వాగ్దానాలను ఇస్తున్నారని,ఇచ్చిన వాగ్దానాలు అమలయ్యేంతవరకు ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఉచితమైన హామీలను ఇస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తూ అధికారం చేపట్టాక, ఒకరి ఇద్దరికీ హామీలు ఇచ్చి ప్రజలందరిని మోసం చేస్తున్నారని,ప్రజలు చైతన్యంతో అనునిత్యం ప్రజల కోసం పోరాడే వారికి పట్టం కట్టాలని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్నందున ఆసభలో ప్రజా తీర్మానాలను పెట్టి,ప్రభుత్వాలు



అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించి, భవిష్యత్తులో పోరాటాలను రూపొందించి, ఆ మహాసభల స్ఫూర్తితో ప్రభుత్వాన్ని ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ నెల 24వ తేదీన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జ్ఞాపక జ్యోతి స్మృతిని కొత్తగూడెం గ్రామం నుండి సంగారెడ్డి మహాసభలో పాల్గొనే జాతీయ నాయకులకు అందిస్తామని,స్వరాజ్యం గారి జ్యోతి సభకు 24వ తేదీన కొత్తగూడెం గ్రామానికి ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ(ఎం) నిత్యం ప్రజల కోసం ప్రజా పోరాటాలు చేస్తుందన్నారు. ఆనాడు జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో, నేటికీ దేశంలో ఉన్న 80 శాతం మంది పేద మధ్యతరగతి వర్గాల మేలు కోసం ప్రభుత్వాలు పనిచేయకుండా, కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు ఈ దేశ సంపదను దోచిపెడుతుందని అలా జరగకూడదని సీపీఐ(ఎం) పోరాడుతుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏండ్లు దాటినా ఇంకా అనేకమందికి తినటానికి తిండిగాని ఉండడానికి గూడుగాని సరియైనటువంటి విద్య వైద్యం అందక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటులో గాని శాసనసభలో గానీ సీపీఐ(ఎం) ప్రతినిధులు లేకపోవడం చేత ప్రజల పక్షాన మాట్లాడే నాయకులు కరువయ్యారని ఆవేదన చెందారు. పోరాటాల పార్టీ అయిన సీపీఐ(ఎం)కి ప్రజలు మద్దతిచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య, దేవరాజు, ముత్తయ్య, సోమయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ప్రపంచ మానవాళి విముక్తి ప్రదాత లెనిన్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రపంచ మానవాళి విముక్తికి కృషిచేసి ప్రపంచంలోనే తొలి సోషలిస్ట్ రాజ్యాన్ని సాధించిన మహా నాయకుడు విముక్తి ప్రదాత లెనిన్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్‌లో ఐవి లెనిన్ 101వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి కొనసాగిన దోపిడీని తుడముట్టించి సమ సమాజాన్ని నిర్మించాడని ఆయన సేవలను కొనియాడారు. మార్క్స్ శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఆయన అమల్లోకి తీసుకు వచ్చారని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి సంపద ప్రజలందరికీ సమానంగా అందించాలని ఆకాంక్షించారని పేర్కొన్నారు. లెనిన్ భారత స్వాతంత్ర ఉద్యమాన్ని కూడా బలపరచారని తెలిపారు. ప్రపంచ శ్రామిక ప్రజలందరికీ సకల సౌకర్యాలు అందించాలని, అది సోషలిస్టు వ్యవస్థలో సాధ్యమని లెనిన్ భావించారని అన్నారు. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, మేకన పోయిన శేఖర్, వీరబోయిన రవి, నాయకులు అవిర అప్పయ్య, వెలుగు మధు చేగువేరా, కంచు గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హతగల వారు దరఖాస్తు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు



నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ప్రజలకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని టీక్యా తండా గ్రామసభ లో పాల్గొని మాట్లాడుతూ పథకాల యొక్క వివరాలను గ్రామసభలో ప్రజలందరికీ తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అర్హత కలిగి ఉండి లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేనటువంటి వారు అందరూ గ్రామసభలో , మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రజాసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేసినారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా అధికారుల సూచన మేరకు దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత ,రెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో ముమ్మరంగా అభివృద్ధి

నవతెలంగాణ-నేరేడుచర్ల



స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్నామని మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం లో నిర్వహించిన పాలకవర్గం చివరి సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో మంజూరైన రూ.15 కోట్ల నిధులు విడుదల కాకపోవడంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో విడుదల అయ్యాయన్నారు. పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు, రూ.1.50 కోట్లతో పట్టణంలో సీసీ రహదారులు, మురికి కాలువల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ వలన పాత నేరేడుచర్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నందున యార్డు తరలింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాలకవర్గం పదవీకాలం పూర్తి కావస్తున్నప్పటికీ మంత్రి ఉత్తమ్ సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన వెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, షేక్ షహనాజ్, తాళ్లూరి సాయి, షేక్ బాషా, కొదమగుండ్ల సరిత,బాణోతు లలితా భరత్, నూకల సుగుణమ్మ, వేమూరి నాగవేణి, కుంకు సులోచన, బైరెడ్డి జితేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వీరాచారికి తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం

నవ తెలంగాణ-సూర్యాపేట



శ్రీశ్రీ కళావేదిక తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఫోరం వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన కవి రచయిత సామాజిక కార్యకర్త పోతుగంటి వీరాచారికి తెలుగు కీర్తి ప్రతిభా జాతీయ పురస్కారం లభించింది. విజయవాడలోని శ్రీ కౌత పూర్ణనంద్ విలాస్ కళావేదికలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కొల్లి రమావతి, ఈశ్వరి భూషణం, డాక్టర్ పార్థసారథి చేతుల మీదుగా ఘనంగా పూలమాలవా శాలువాతో సత్కరించి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాహితీవేత్త పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ తనకు పురస్కారాన్ని అందజేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్, జాతీయకన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరా చారిని సాహితి మిత్రులు, శివరాత్రి వెంకన్న కాశీ నాగార్జున చారి అభినందనలు తెలియజేశారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు బంధు ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల గుర్తించడం జరుగుతుందని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందక పోయినట్లయితే మరో మారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వం నిబంధనల మేరకు అధికారులు గ్రామ సభల ద్వారా ఎంపిక చేస్తారన్నారు.

పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్దిదారుల ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్‌డీఓ శ్రీనివాసులుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను సేకరించడానికి ఈ గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నాలుగు పథకాలకు అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని అన్నారు. రైతుభరోసా పథకం ద్వారా ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12 వేల రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయభరోసా ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు వ్యవసాయ కూలీలకు అందజేస్తుందని అన్నారు. రేషన్‌కార్డులు లేని వారికి నూతనరేషన్‌కార్డులు అందజేస్తుందని తెలిపారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇల్లు స్వీకరించడం జరిగిందని, గుడిసెలు, రేకులు, పెంకుటిల్లు ఉన్న వారికి పక్కా అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, మండల వ్యవసాయ అధికారిస్వర్ణ, జీపి ప్రత్యేక అధికారి మౌనిక, ఏపీఓ శైలజ, సివిల్ సప్లై డిటి నాగేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లవద్దు

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవ తెలంగాణ-సూర్యాపేట



గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టీలెవెల్ వ్యాపారాలను నమ్మవద్దని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. మీ క్రింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దని సూచించారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేసిన విషయమై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులను చైతన్య పరిచి ఫిర్యాదులు తీసుకుని జిల్లాలో రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ గుర్తుచేశారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థిక పరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారని ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలుగజేస్తున్నారని వివరించారు. భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలన్నారు. గొలుసు కట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయని ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే నని పేర్కొన్నారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దని సూచించారు.మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే నగదు తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా లో సైబర్ సెక్యూరిటీ సెల్ నిర్వహిస్తున్నమని పేర్కొన్నారు. డీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లాలో సైబర్ సెక్యూరిటీ సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు.మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, వాట్సప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ విధానాలతో వ్యవసాయరంగం కుదేలు

- ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ కార్యవర్గ సభ్యులు కోపోజు సూర్యనారాయణ

నవతెలంగాణ-చిలుకూరు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన వ్యవసాయ రంగం కుదేలవుతున్నదని ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ కార్యవర్గ సభ్యులు కోపోజు సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని జర్రిపోతుల గూడెం గ్రామంలో జరిగిన కిసాన్ సభ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆ పార్టీలు చేస్తున్న దొంగ వైఖరి వలన వ్యవసాయ రంగం కుదేలవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా రైతులు 70 శాతం ఉన్నప్పటికీ బడ్జెట్లో 50 శాతం నిధులు కేటాయించడం రైతులను మోసం చేయడమే అన్నారు. రైతుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు ఢిల్లీ సరిహద్దులో రైతులు చేస్తున్న దీక్షను సందర్శించి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు లేనియెడల వీలైనంత త్వరలో నూతన కార్యచరణ రూపొందిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడియాల రాజు రామిశెట్టి కోటయ్య పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కాంపాటి వెంకటయ్య వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

- కాంగ్రెస్‌పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడ టౌన్

మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డుల్లో అధికారులు నిర్వహించే సమావేశాలను అర్హులైన ప్రజలందరూ సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోదాడ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. గత పదేండ్లు పరిపాలించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల వద్దకే అధికారులను పంపించి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు.



అర్హులైన ప్రజలందరూ దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు షేక్ యాకూబ్ వెంకటేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

20 రోజుల నిబంధన ఎత్తివేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె



భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హతగా ఉపాధి హామీ పని ఏడాదికి కనీసం 20 రోజులు పని చేయాలని నిబంధనలను వెంటనే తొలగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మోతె మండలం రాఘవాపురం గ్రామంలో జరిగిన గ్రామ సభలో తహసీల్దార్ సంఘమిత్రకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 20 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేస్తామని ప్రభుత్వం నిబంధనలు పెట్టడం సమంజసం కాదన్నారు. లబ్ధిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరుతో 12 వేల రూపాయల పథకాన్ని కుదించి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కెన్నెర పోతయ్య, గ్రామ కార్యదర్శి బూడిద లింగయ్య పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్‌తోనే పార్టీలో ఉన్నతస్థానం

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

యువజన కాంగ్రెస్‌తోనే కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానం లభిస్తుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక వైట్ హౌజ్‌లో యంగ్ ఇండియాకే బోల్ సీజన్-5 పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. యువజన కాంగ్రెస్ లో కష్టపడి పని చేసిన వారికి భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన గుర్తింపు లభిస్తుందన్నారు. భారత యువజన కాంగ్రెస్ కు మూలమైన యువశక్తిని వెలికి తీసేందుకు యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5 కార్యక్రమం గొప్ప అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, టిపిసిసి పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ, ఎస్సీసెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, నల్లగొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ బేగ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, నాయకులు రావుల రాంబాబు, పందిరి మల్లేష్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



నాలుగేండ్లుగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ.4వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లలో మౌళిక సదుపాయాలు మెరుగుపరచాలని, స్వాతంత్రం వచ్చి 78ఏళ్ల దాటినప్పటికీ తెలంగాణ ఏర్పడి 10ఏండ్లు దాటినప్పటికీ ఇప్పటికీ అనేక హాస్టళ్లు అద్దె భవనాల్లో ఉండడం సిగ్గుచేటు విషయమని, ఇప్పటికే అనేక బాలిక హాస్టల్లో తగు విధంగా మరుగుదొడ్ల సౌకర్యం లేదని, అనేక ప్రభుత్వ బాలికల పాఠశాలలో 500 మంది విద్యార్థినులకు కేవలం ఒకే ఒక మరుగుదొడ్డి ఉన్న బాధాకరమైన పాఠశాలలు తెలంగాణలో కోకొల్లు గా ఉన్నాయని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత తెలంగాణ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు సున్నాలు కూడా వేయలేదని కనీసం ఈ ప్రభుత్వం అయినా సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. మహాత్మ జ్యోతిరావు పూలే విదేశీ విద్య ఓవర్సీస్ మంజూరు సంఖ్య పెంచాలని, అందుకు తగ్గ నిధులను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను తో పాటు పదివేల ర్యాంకు నిబంధనలు ఎత్తివేస్తామని, ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు స్కాలర్షిప్ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తామని పెరిగిన ధరల ప్రకారం ప్రతి ఏటా స్కాలర్షిప్ మెస్ ఛార్జీలు పెంచుతామని ప్రైవేటు యూనివర్సిటీలలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, గోపగాని రవి,నిమ్మల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో మాజీ చైర్మెన్ ఎడ్ల సత్తి రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మెన్ ఎడ్ల సత్తి రెడ్డి జన్మదినం సందర్భంగా వారి అభి మానులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు.కేక్ కట్ చేసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారి అభిమానులు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు, గౌడ సంగం అధ్యక్షులు దంతురి వెంకటేష్,మాజీ పాలసంఘం చైర్మెన్ నకిరేకంటి నర్సింహ,మోర రాంరెడ్డి, దొంకేని అశోక్,వళ్ళందస్ పరమేష్,అన్నెపు శ్రీశైలం,ఎండి బాబా,జూపెల్లి నర్సింహ,తోటకూర నవీన్,వెంకటేష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సానుభూతిపరుడు చంద్రయ్య మృతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని కురుమ కొత్తగూడెం గ్రామానికి చెందిన కోడూరు చంద్రయ్య అంత్యక్రియలు మంగళవారం నిర్వహి ంచారు. అంత్యక్రియలకు హాజరైన రైతుసంఘం రాష్ట్ర నాయ కులు బండ శ్రీశైలం మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.చంద్రయ్య అనా రోగ్యంతో అకాలంగా మృతి చెందడం బాధాకరమన్నారు.ఆయన అకాల మృతి పట్ల సంతాపం తెలిపారు.కుటుంబానికి సానుభూతి తెలిపారు.అంత్యక్రియల్లో నాయకులు ముత్యాలు,కొమ్మ మల్లేష్, మంగ మల్లేశం,రొమ్ముల సత్తయ్య రొమ్ముల గాలయ్య,శంకరయ్య,రమేష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయండి

- రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-తుర్కపల్లి



జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం తుర్కపల్లి మండల కమిటీ సమావేశం కొక్కొండ లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం మహాసభల పోస్టర్‌ను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశంతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) మూడేండ్లకోసారి రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మండల కమిటీసభ్యులు కొక్కొండ లింగయ్య ,తూటి వెంకటేశం, గడ్డమీది నర్సింహ, మాతయ్య, నాగులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగా-ఆలేరుటౌన్

యాదాద్రి బోనగిరి జిల్లాలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో బాల,బాలికల కొరకు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు యాదాద్రి బోనగిరి జిల్లా ఆర్ఎల్‌సీ శ్రీకాంత్ గంద్ర, మండలకేంద్రంలో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆలేరులో బాలికలకు, భువనగిరి, చౌటుప్పల్ బాలురకు పాఠశాల, కళాశాలల్లో 5వ తరగతి, ఇంటర్ ప్రధమ సంవత్సరం, 6,7,8,తరగతుల్లో మైనార్టీ బ్యాక్‌లాగ్ సీట్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకొరకు,ఆలేరు ప్రిన్సిపాల్, 7995057988 , బోనగిరి ప్రిన్సిపాల్ ,7331170858,చౌటుప్పల్ ప్రిన్సిపాల్ ,7995057989కు సంప్రదించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక సుందరయ్యభవన్‌లో మంగళవారం ఎస్ఎఫ్ఐ పట్టణ 17వ మహాసభ పట్టణ అధ్యక్షుడు ఈర్ల రాహుల్ అధ్యక్షతన నిర్వహించారు.పట్టణ 17 వ మహాసభకు ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ మాయ కృష్ణ,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజులు మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ 1970 కేరళ రాజధాని తిరువనంతపురంలో డామ్‌డామ్ అనే నగరంలో నలుగురి విద్యార్థులతో ఏర్పడి పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 250 మంది విద్యార్థి నాయకులు అమరవీరుల ఆశయాలతో ముందుకెళ్తుందన్నారు.అనంతరం నూతన అధ్యక్ష ,కార్యదర్శులుగా ఎండి నేహాల్ ఈర్ల రాహుల్‌ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చింతల శివ, జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్ పట్టణ నాయకులు పూజిత ,మేఘన, మనిషా, నందిని, సుష్మ ,వెన్నెల, సోహన్, మహేష్, హర్షవర్ధన్, శేషు ,శ్రీధర్,ఆకాష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆంగ్లభాషతోనే భవిష్యత్తు

- జిల్లా విద్యాధికారి కె.సత్యనారాయణ

నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థులకు ఆంగ్లభాషతోనే భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాధికారి కె.సత్య నారాయణ అన్నారు.ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వెన్నెల కాలేజీలో మండల స్థాయిలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు ఉపన్యాస, ఇంగ్లీష్ ఒలంపియాడ్‌పై పోటీలు నిర్వహించారు. ఎల్టా జిల్లా అధ్యక్షులు ఎస్.కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడారు.విద్యార్థుల్లో ఉన్న ఆంగ్ల భాష నైపుణ్యాలను వెలికి తీయటానికి, విద్యార్థులకు ఆంగ్లభాష పట్ల ఉన్నటువంటి భయాన్ని తొలగించడానికి, ఎల్టా జిల్లా కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఇట్లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ధైర్యం బలపడుతుందన్నారు.ఆంగ్ల భాష అంటే భయం పోతుందని, భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవడానికి సహకరిస్తుందన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా బాగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ పి.లింగారెడ్డి, ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్‌రావు, కోశాధికారి ప్రభాకర్‌రెడ్డి,ఒలంపియాడ్ జిల్లా కో ఆర్డినేటర్ కె రమేష్, ఫెసిలిటేటర్ ఎం.సైదులు, న్యాయ నిర్ణేతలు బి.రవికుమార్, మల్సూర్, భాస్కర్‌రెడ్డి, ఫెభా, పి.సతీష్‌కుమార్, ఎల్టా మండల కోఆర్డినేటర్స్, జిల్లాలోని ఆంగ్లభాష బోధించే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికి చెందుతాయి

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులందరికి చెందుతాయని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజాపాలనలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన వార్డుసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు నిజమైన లబ్దిదారుల ఎంపికకు



పారదర్శకత ప్రాధాన్యతనిస్తూ నేటి నుండి ఈ నెల 24 వరకు వార్డుసభల ద్వారా లబ్దిదారులను గుర్తించనున్నట్టు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు సమన్వయం చేసుకుంటూ అధికారులు వార్డుసభలను విజయవంతం చేయాలని సూచించారు. మున్సిపల్ అధికారులు వార్డుసభల వద్ద ఉండి ముందుకు నడిపించాలన్నారు. బీఆర్ఎస్ చేసే అసత్య ప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దన్నారు. వార్డుసభల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఎవరూ అధైర్యపడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గ్రామసభలో పాల్గొన్న ప్రభుత్వ విప్

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీఓ కృష్ణారెడ్డి,డీఆర్‌డీఓ పీడీ నాగిరెడ్డితో కలిసి మాట్లాడారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. ప్రజా ప్రభుత్వంలో గత పాలకులు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త



రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టీం లీడర్ దామోదర్ ,ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ పాల్గొన్నారు. లక్ష్మక్కపెల్లి, బూరుగుపల్లి, రేణిగుంట, దూదివెంకటాపురం, కొత్తజాల గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు జరగగా ఆవుల కిషన్, నాగవేణి,పద్మజ, సంతోషి నిర్మల, చందా రమేష్ టీం లీడర్లుగా వ్యవహరించారు.

వేణుకొండలు సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ ఉద్యమ గాయకుడు బొల్లెపల్లి వేణుకొండలు జయంతి సందర్భంగా వేణుకొండల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ రాయగిరి సహృదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేణుకొండల్ మిత్ర బృందం సభ్యులు కుతాడి సురేష్, ఇటుకల దేవేందర్ ,వనం రాజు,హీరేకర్ లాఖాన్‌జీ, ఎండి కరీం, కొల్లూరి హరీష్, నరికడపమధు, గుండెవంశీ,మోతెమనోహర్, బోనాలనరేందర్, చెన్ననాయక్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులందరికీ జియోట్యాగ్ నెంబర్ ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట



చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న చాలామంది చేనేత వృత్తిదారులకు, కార్మికులకు జియో ట్యాగ్ నెంబర్ లేనందున ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, వృత్తిపై జీవనం సాగిస్తున్న కార్మికులందరికీ జియోట్యాగ్ నెంబర్ ఇయ్యాలని తెలంగాణ టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ రాపోలు నరసింహ కోరారు. హైదరాబాదులో చేనేత, జౌళిశాఖ తెలంగాణ రాష్ట్ర కమిషనర్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఒక చేనేత వస్త్రం తయారు కావాలంటే ముడిసరుకు నుండి చాలామంది కార్మికులు పని చేయాల్సి ఉంటుందన్నారు.నూలు ముడి సరుకు నుండి పాయలు పోయడం, డిజైన్ వేయడం, కట్లు కట్టడం, రబ్బర్లు చుట్టడం, రంగులు అద్దడం, వాటిని వార్పులు చాపడం, అచ్చులు అతకడం, కండెలు పట్టడం, తర్వాత మగ్గం నేయడం ఇలా వస్త్రం తయారు కావడానికి ఇన్ని దశల్లో కార్మికులు పనిచేయాల్సి ఉంటుం దన్నారు.కానీ ప్రస్తుతం మీరు కేవలం మగ్గం నేసే వారికి జియోట్యాగ్ నెంబర్ వేసి వారికి ఒక హెల్పర్‌కు అవకాశం ఇస్తున్నారని తెలిపారు. దీనిని పునర్ ఆలోచించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వృత్తిలో పనిచేసే ప్రతి ఒక్కరికి జియో ట్యాగ్ నెంబర్ ఇవ్వాలని కోరారు.చేనేతవృత్తిలో వివిధ పనులు చేసే వారందరికి జియోట్యాగ్ నెంబర్లు లేక వారికి ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మిగిలిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మొదట జియోట్యాగ్ నెంబర్ వేసే సమయంలో అనేక అవకతవకలు జరిగాయని, ఇప్పుడు అలాగే యథాతథంగా అమలు చేయడం వల్ల అర్హుల కంటే అనర్హులే ఎక్కువ మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు.అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చేనేత వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికి జియో ట్యాగ్ నెంబర్ వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. మంగళవారం భువనగిరి మండలం ముత్తిరెడ్డి గూడెంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో హాజరై మాట్లాడారు.ఈనెల 26 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు.ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించడం జరిగిందని తెలిపారు.వచ్చిన ప్రతి దరఖాస్తులు తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేస్తామని భరోసా కల్పించారు. వ్యవసాయసాగుకు యోగ్యమైన భూములను పక్కాగా గుర్తించామని తెలిపారు.పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నమోదు చేయబడి 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తు సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా నిర్ధారించమని తెలిపారు.ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారితో పాటు అర్హత కలిగి లబ్దిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.అదనపు కుటుంబసభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామసభల ద్వారా ఆమోదించుకొని, అదనపు కుటుంబసభ్యులను చేర్చడం జరుగుతుందన్నారు.ఈ విషయంలో అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద గత గ్రామసభలో ఇండ్లు లేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు.వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామసభల్లో అందరి సమక్షంలో చదివి వినిపించారు.అభ్యంతరాలు లేకుండా గ్రామసభ వీటికి ఆమోదం తెలిపింది.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, స్థానిక అధికారులు, గ్రామప్రజలు ఎడ్ల శ్రీనివాస్, పులిగిల్ల బాలయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈఓ సత్యనారాయణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని కోరారు.కులగణన చేసిన ఉపాధ్యాయులకు సెలవు రోజులకు గాను సీసీఎల్ మంజూరు చేయాలని, ఉపాధ్యాయుల సాధారణ బదిలీలు - 2024 అధికార దుర్వినియోగం పాల్పడిన సంబంధిత విద్యాధికారులను తక్షణమే విధుల నుండి తొలిగించాలని డిమాండ్ చేశారు.వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యదర్శులు కె.రాజగోపాల్, జీవీ.రమణారావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.కరుణాకర్, జిల్లా నాయకులు బండ నర్సిరెడ్డి,పి.సుదర్శన్‌రెడ్డి, రవీందర్ ఉన్నారు.



గ్రామసభలు పారదర్శకంగా నిర్వహించాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వ సంక్షేమపథకాల అమలు కోసం మంగళవారం నుండి రామన్నపేట మండలంలో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో అధికారులు ప్రకటించిన అర్హుల జాబితా తప్పులతడకగా ఉండి, పేదలను గందరగోళపరిచే విధంగా ఉందని, గ్రామ సభలు పారదర్శకంగా జరగడం లేదని,పారదర్శకంగా జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఆ పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు.సంక్షేమ పథకాల అమలు కోసం ఈరోజు పల్లివాడ, ఇస్కిళ్ల, లక్ష్మాపురం, నీర్నెంల, బాచుపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా దరఖాస్తు చేసుకున్న సంఖ్యకు అర్హుల సంఖ్యకు పొంతన లేకుండా ఉందన్నారు.అనేక మందిని అనర్హులను జాబితాలో చేర్చి నిజమైన అర్హులను కనీసం ప్రకటించడం లేదన్నారు.రేషన్ కార్డులు గతంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే రావడం జరిగిందని, ప్రజా పాలన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవడం లేదని విమర్శించారు. దీని మూలంగా గ్రామాల్లో చాలామంది గందరగోళపడుతున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఉపాధి కూలీలకు ఇచ్చే 12 వేల రూపాయలలో అనేక షరతులు పెట్టి దానిని కూడా పేద ప్రజలకు దూరం చేస్తున్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి అర్హులను ప్రకటిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం దరఖాస్తు చేసుకున్న వారిని మాత్రమే పేర్లు ప్రకటించి తూతూ మంత్రంగా గ్రామసభలు ముగిస్తున్నారనిన్నారు. అధికారుల నిలదీస్తే సమాధానం చెప్పకుండా దాటవేసి వెళ్తున్నారని, ఇవేం గ్రామసభలని ప్రశ్నించారు.రేపటి నుండి జరగబోయే గ్రామసభలు పారదర్శకంగా నిర్వహించకుంటే గ్రామ సభలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిన ఆనంద్, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, గన్నబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, గొరిగే సోములు, నీల ఐలయ్య, పల్లె సత్యం, గట్టు జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలనలో పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-తుర్కపల్లి

ప్రజా పాలనలో అర్హులైన పేద ప్రజలను గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, తహ సీల్దార్ దేశ్యా నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో వారు మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ,పంచాయతీ కార్యదర్శి జ్యోతి, గ్రామస్థాయి అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు,మహిళలు పాల్గొన్నారు.



నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణకేంద్రానికి చెందిన లవణం జనార్దన్ చిత్రపటానికి మంగళవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్థానిక నాయకులతో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గొరిగే నర్సింహ, పున్న వెంకటేశం, ఎండి ఆమేర్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిర్యాల మల్లేశం, లవణం రాము, బొడ్డు అల్లయ్య, ఎండి ఆజాజ్, శ్రీధర్, జాల అమరేందర్‌రెడ్డి ఉన్నారు.

భువనగిరి పట్టణంలో గ్రామసభ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని పలువార్డులలో మున్సిపల్ ఆధ్వర్యంలో గ్రామసభలు మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు.రేషన్ కార్డులలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వార్డ్ కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె జహంగీర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ఇట్టబోయిన సబిత, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ ఉడుత రమేష్, గోపె శివ, సిరిపంగ నాగరాజు, దొంతి నిర్మల, ఇఫ్తాకర్, కూర శివ, నీల వాసుదేవ్, కూర నాగేందర్ పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన పేద ప్రజలందరికీ వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందేలా చూడాలని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని మానాయకుంట గ్రామంలోని గ్రామ సభలో ఆయన మాట్లాడారు.ఎవరికైనా దరఖాస్తు చేసుకున్న వారి పేరు లిస్టులో లేకున్నట్లయితే ఆందోళన చెందకూడదన్నారు.మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, ఎంఈఓ సబిత, ఎంపీఓ ప్రేమలత , మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడారి పద్మ ,మెడబోయిన శ్రీను ,ఉప్పల వినోద, తరాల శ్రీశైలం పాల్గొన్నారు.

ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్‌ను బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఎస్సైని కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టుతిరుమలేష్, మండల సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్‌గౌడ్, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ కాకల్ల ఉపేందర్, మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్, మాజీ సర్పంచులు గుంటి మధుసూదన్‌రెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి, నాగిర్తి గోపిరెడ్డి,, వీరేశం, అంకతి సుదర్శన్, ఆకిరెడ్డి నర్సయ్య, తోట సత్తయ్యగౌడ్, ఐరేని నవీన్‌కుమార్ పాల్గొనారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-భువనగిరి

అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి గ్రామానికి చెందిన నజీర్‌కు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి రూ.2 లక్షల ఎల్ఓసీని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు,కాంగ్రెస్ జిల్లా నాయకులు మహమ్మద్ ఫసీయుద్దీన్ ,మహ్మద్ గఫార్ మామ ఎస్‌కె.పాషాబషీర్ పాల్గొన్నారు.

గ్రామసభలలో వివరాలు చదివి వినిపించడం తప్ప మరేమీ లేదు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ఆరు గ్యారంటీల దరఖాస్తులను గ్రామసభలలో పరిశీలించి లబ్దిదారుల జాబితాను తయారు చేయకుండా పేరుకే నామమాత్రంగా గ్రామ సభలు జరుపుతున్నారని సిపిఐ(ఎం)శాఖ కార్యదర్శి కవిడే సురేష్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని గోకారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు.అధికారులు గ్రామ సభలలో కనీస సమాచారం లేకుండా లబ్దిదారుల వివరాలను అడిగిన ఎవర్ని ఎంపిక చేయలేదన్నారు. ఇంకా ఎంక్వయిరీ జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అంటూ ఎలాంటి చర్చ జరగకుండానే రసాభాస మధ్య గ్రామ సభ ముగించారన్నారు.

కేరళ తరహాలో నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

కేరళ తరహాలో రాష్ట్రంలో 14 రకాల నిత్యావసర వస్తువులను పేదలకు రెషన్ షాప్‌ల ద్వారా పంపిణీ చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు కల్లూరి నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఐద్వా భువనగిరి పట్టణ కమిటి ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని , కేరళ తరహాలో 14 రకాల వస్తువులు పంపిణీ చేయాలని ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా కల్లూరి నాగమణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగు



తున్నాయని,కానీ పేదవాడి వేతనం మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి వస్తువుపై జీఎస్టీ విధిస్తున్న కేంద్ర ప్రభుత్వం ధరల పెరుగుదలకు కారణం అవుతున్న పెట్రోల్, డీజిల్ పైన జీఎస్టీ విధించకుండా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 70శాతం పైగా టాక్స్ వసూలు చేస్తుందన్నారు.జీఎస్టీ అయితే కేవలం 18శాతం మాత్రమే. వసూలు చేసేవారని, పెరిగిన నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలో పేదలకు గోధుమలు, బియ్యం , పప్పు, ఉప్పు, చక్కెర, చింత పండు , సబ్బులు తదితర నిత్యావసర వస్తువులు 14 రకాల వాటిని మన తెలంగాణ రాష్ట్రం లో కూడా ప్రభుత్వం పంపిణీచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా టౌన్ కమిటీ సభ్యురాలు అంబటి లలిత, నాయకులు అంజలి, సునీత, శరణ్య, మాధవి,హారిక, అలివేలు, మంజుల పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన శారాజుపేట గ్రామస్తులు

నవతెలంగాణ-ఆలేరుటౌను

జలయజ్ఞంలో భాగంగా జనగామ జిల్లాలోని అశ్వరావుపల్లి ప్రాజెక్టు నుండి, టంగుటూరు గ్రామం మల్లన్న చెరువు కాలువ ద్వారా, శారాజీపేట గ్రామంలోని అడ్లూరు చెరువులోకి నీరు నింపేందుకు సహకరించి, చొరవ చూపిన ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన యువకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్లూరు చెరువు కింద 264 ఎకరాల విస్తీర్ణం ఉందన్నారు. సాగులోకి వస్తుందన్నారు. రైతుల పక్షాన, గ్రామానికి చెందిన యువకులు ధన్యవాదాలు తెలిపారు.



జాగృతి విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌నకు ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన బీబీఏ లాజిస్టిక్ విద్యార్థులు లాజిస్టిక్స్‌కు చెందిన వివిధ ఎంఎన్సీ కంపెనీలలో ఒక సంవత్సర కాలం పాటు ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా. బొజ్జ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రెండేండ్ల కింద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీబీఏ లాజిస్టిక్ కోర్సును మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని భువనగిరిలో గల జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రవేశపెట్టామన్నారు.ఈ కోర్సులో మూడో సంవత్సరం చదువు తూనే ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి మంచి ఉద్యోగ అవకాశాలు పొందడం జరుగుతుందన్నారు. జాగృతి కళాశాలలో రెండేండ్ల కింద ప్రవేశపెట్టిన బీబీఏ లాజిస్టిక్స్ కోర్సులో అడ్మిషన్ పొందిన 15 మంది విద్యార్థులందరికి ఇంటర్న్‌షిప్ అవకాశము వచ్చినందుకు సంతోషిస్తున్నాము. మా విద్యార్థులు విజయవంతంగా ఇంటర్‌షిప్ పూర్తి చేసుకొని మంచి ఉద్యోగఅవకాశాలు పొందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.మణిపాల్ రెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ నవీన్,లాజిస్టిక్స్ అధ్యాపక బృందం బాలేశ్వర్,వెంకటరమణ, శ్రావణి, శైలేష్, వీరేందర్ పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు భిక్షారెడ్డి మృతి



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిగిరెడ్డి భిక్షమా రెడ్డి (80) మంగళవారం మృతి చెందారు. బిక్షమా రెడ్డి మృతి మండలాలను కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. భీష్మా రెడ్డి మృతదేహానికి పూలమాలలు పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కల్మలచెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య, మాజీ సర్పంచి మూలగుండ్ల సీతారామరెడ్డి, సీనియర్ నాయకులు మూలగుండ్ల సైదిరెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ నిధుల విడుదల పట్ల హర్షం



నవతెలంగాణ కోదాడ టౌన్

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వం అర్హులైన రైతులకు నాలుగో విడత రుణమాఫీ నిధులు విడుదల చేసిన సందర్భంగా రైతుల పక్షాన వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పీఏసీఎస్ పరిధిలోని 154 మంది రైతులు తీసుకున్న రూ.92 లక్షలు మాఫీ చేసిన సందర్భంగా ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. రెండు లక్షలపైన తీసుకున్న రుణాలు ఇంకా అనేక కారణాల చేత మిగిలి ఉన్న రైతుల రుణాలు కూడా త్వరలోనే మాఫీ అవుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరి రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ప్రతి నిరుపేద కుటుంబనికి ప్రభుత్వ పథకాలు

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు రోజుల ప్రజాపాలన గ్రామ సభను సంబంధిత అధికారులతో కలిసి, ఆలేరు మండలం మంతపురి గ్రామంలో, ఆలేరు పురపాలక సంఘం మొదటి వార్డులో మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గతబీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో ఆరు లక్షల రేషన్‌కార్డులు కట్ చేసి, 40 వేల రేషన్ కార్డులు



ఇచ్చారన్నారు.ప్రజాప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ, అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్‌కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు, రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామని వివరించారు. గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు.గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ రమేష్‌కుమార్, మండల ప్రత్యేకఅధికారి గోపాల్, మున్సిపల్ కమిషనర్ కే.లక్ష్మీ, వార్డు కౌన్సిల్ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు



నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమని శాసనసభ సభ్యులు మందుల సామెల్ అన్నారు మంగళవారం మండల కేంద్రం మండల పరిధిలోని పెద్దనేమిల గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాల కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన సాగుతుందని ప్రజాపాలనలో ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకం ప్రజల వద్దకు చేరే విధంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత పంచాయతీ కార్యదర్శి వినోద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెన్నారెడ్డి వివేక్ రెడ్డి మాజీ సర్పంచ్ మరాఠీ రామస్వామి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్, నాయకులు చురకంటి చంద్రారెడ్డి, పాల్వాయి నాగరాజు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, దేవిరెడ్డి నర్సిరెడ్డి గోరుగంటి రామ కిషన్ రావు కట్ట మల్లారెడ్డి, సురుగు రామచంద్రయ్య బంటు క్రాంతి, గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల కోసం భారీగా దరఖాస్తులు

నవతెలంగాణ-మునగాల

మండలంలోని ఆరు గ్రామాలలో అధికారులు మంగళవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం భారీగా 266 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇంకా రేషన్ కార్డుల కోసం 176 మంది. ఇందిరమ్మ ఆత్మియ భరోసా కోసం 318 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తాహసీల్దారు వలిగొండ ఆంజనేయులు తెలిపారు. గ్రామాల వారీగా దరఖాస్తుల వివరాలను పరిశీలిస్తే ఆకుపాములలో ఆత్మీయ భరోసాకు 23, కొత్త రేషన్ కార్డుల కోసం 77, ఇందిరమ్మ ఇండ్ల కోసం 31 మంది దరఖాస్తు లు చేసుకున్నారు.ఇంకా ఈదుల వాగు తండాలో ఆత్మీయ భరోసా కు1.రేషన్ కార్డుల కు9.ఇండ్ల కో సం 20 దరఖాస్తులు ఇచ్చారు. కో దండ రామాపురం లో ఆత్మీయ భరోసాకు 90.రేషన్ కార్డుల కు 27.ఇళ్ల కోసం44దరఖాస్తులు ఇ చ్చారు.నారాయణ గూడెంలో ఆ త్మీయ భరోసా కు 127.రేషన్ కా ర్డులకు 4గురు.ఇళ్ల కోసం128 మంది దరఖాస్తు చేసుకున్నారు. నేలమర్రిలో ఆత్మీయ భరోసాకు 40.రేషన్ కార్డులకు 43.ఇళ్ల కో సం 34మంది దరఖాస్తులు ఇచ్చా రు.విజయ రాఘవా పురంలో రై తు భరోసా కోసం ఒకరు.ఆత్మీయ భరోసాకు 37.రేషన్ కార్డుల కు16 మంది.ఇళ్ల కోసం 9మంది దరఖా స్తును ఆయా శాఖల అధికారుల కు అందించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో సూర్యనారాయణ.డి ప్యూటి తాహసీల్దారు సత్యనారా యణ,ఎంపిడిఓ రమేశ్ దీన్‌దయాళ్ ఐ.నారపరాజు రామారావు పాల్గొన్నారు.

గందరగోళంగా గ్రామసభలు



నవతెలంగాణ-గరిడేపల్లి

గరిడేపల్లి మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు గందరగోళంగా మారాయి. గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలకు వచ్చిన లబ్ధిదారుల అధికారులు జాబితా చదవడంతో గ్రామసభలలో వచ్చిన ప్రజలు మేము అర్హులం అయినప్పటికీ మా పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఎందుకు రాలేదని అధికారులను ప్రశ్నించారు. గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు కీతవారిగూడెం, గడ్డిపల్లి, సర్వారం, గానుబండ, లక్ష్మీపురం, కట్టవారి గూడెం, తాళ్ల మల్కాపురం, పలు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. గడ్డిపల్లి గ్రామసభలలో మండల తాసిల్దార్ బండ కవిత రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్,లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుండి అమలు చేస్తున్న రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డులు పథకాలకు ఈనెల 24 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కీతవారిగూడెం గ్రామంలో పలువురు మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని గ్రామసభలలో అధికారులను నిలదీశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, త్రిపురం అంజన్ రెడ్డి, ఎంపీడీవో సరోజ, మండల విద్యాధికారి చత్రు నాయక్, పిఆర్ఏఈ కళ్యాణ్, ఏవో ప్రియతమ కుమార్, ఎస్ఐ చలిగంటి నరేష్, పంచాయతీ సెక్రెటరీలు సాయిబాబా, నాగరాజు, బాలాజీ, సతీష్, నాగేశ్వరరావు, విజయకుమార్ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడ టౌన్

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అమీనా బాద్ గ్రామంలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల చేసిన అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ మండల కమిటీ సభ్యులు జుట్టుకొండ వీరయ్య. గోపతి బిక్షమయ్య సాదే కోటేశ్వరావు కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు వెంపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా గ్రామసభలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని గుండెపురి, తొండ, తాటిపాముల, వెలిశాల, చింతలకుంట తండా, కోట్యా నాయక్ తండ, రాజ నాయక్ తండా, కన్నారెడ్డి కుంట తండా, రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డ్ ఇందిరమ్మ ఇండ్లపై తహసిల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ సభలు ముమ్మరంగా నిర్వహించడం జరిగింది. ఈ మేరకు గ్రామాల్లో ప్రజల వివిధ రకాలుగా దరఖాస్తులను అధికారులకు అందజేశారు.

ప్రజాపాలనపై గ్రామసభలు

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రజాపాలన కార్యక్రమంపై మండలంలోనిఅడివేముల కుంచమర్తి కోమటిపల్లి ఉయ్యాలవాడ గ్రామాలలో ప్రజా పాలన గ్రామ సభలు ను నిర్వహించారు ప్రజాపాలన కార్యక్రమాన్ని తాసిల్దార్ జై శ్రీనివాసులు ప ర్యవేక్షించారు. ఈ కార్యక్రమం ఇందిరమ్మ భరోసా రైతు భరోసా ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిర ఇ ల్లు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను గ్రామసభలో కు ప్రజలకు అధికారులు చదివి వినిపించారు. అనంతరం నూతన దరఖాస్తులు స్వీకరించారు.

బండారు మల్లయ్యపై హత్యా యత్నాన్ని తీవ్రంగా కండిస్తున్నాం

డీసీసీ నల్లగొండ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉప్పలంచ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్యపై జరిగిన దుండగుల దాడిని తీవ్రంగా కండిస్తున్నామని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండారు మల్లయ్య గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు చేస్తూ, 11 సంవత్సరాలు ఉప్పలంచ సర్పంచ్ గా బాధ్యత లు నెరవేర్చారని ఆయన అన్నారు. అలాంటి సౌమ్యులైన బండారు మల్లయ్య పై విచక్షణా రహితంగా దుండగులు దాడి చేయడం చాలా దుర్మార్గమని ఆయన అన్నారు. ఇలాంటి వాటిని కాంగ్రెస్ పార్టీ సహించబోదని, ఈ చర్య కు పాల్పడిన వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని, వారిని కఠినం గా శిక్షించాల ని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బండారు మల్లయ్య ఆ భగవంతుని కృప తో ఆయురారోగ్యాలతో కోలుకోని తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి భూపతి అంజయ్య, అల్లి సైదులు,పెరుమాండ్ల నరేష్, బొల్లికొండ గణేష్,పడాల రమేష్,కడారి అంజయ్య,వంగూరి వెంకన్న, మొగుళ్ళ శ్రీను, లోడే సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బిత్తరపోతున్న లబ్దిదారులు.. మొక్కుబడిగా గ్రామసభలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నేటి నుండి మరో రెండు రోజులపాటు నిర్వహించనున్న గ్రామసభల్లో అధికారులు లబ్దిదారుల జాబితాను చదివి వినిపించడంతో లబ్దిదారులు పోతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,పెన్షన్,కొత్త రేషన్ కార్డు ఒంటి పథకాల జాబితాలో తన పేరు లేదంటే తన పేరు లేదంటూ లబ్దిదారులు ఒకరి ముఖం మరొకరు చూసుకుంటూ బిత్తరపోతున్నారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమపథకాలకు గ్రామసభ ద్వారా ఆమోదం తీసుకునేందుకు మంగళవారం మండలంలోని అల్లందేవిచెరువు,బొటిమీదతండా,చిమిర్యాల, గంగమూలతండా,గుజ్జ,కడపగండితండా, కడీలబావితండా, కొర్రతండాలలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల పేర్లను గ్రామసభలో చదివి వినిపించారు.మంజూరు జాబితాలో అర్హులైన లబ్దిదారులు పేర్లు అందరివి రాకపోవడంతో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు ఆందోళనలకు గురవుతున్నారు.తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నప్పటికీ లబ్దిదారుల్లో ఆందోళన తగ్గడం లేదు.తిరిగి దరఖాస్తులు చేస్తున్నారు.ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులను ప్రశ్నిస్తున్నారు.లబ్దిదారుల జాబితాలో తమ పేర్లు ఎందుకు లేవని ప్రశ్నిస్తే అధికారులు సమాధానం చెప్పడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో జిల్లా,డివిజన్,మండల స్థాయి అధికారులు గీతమాధవి,బాలచందర్, మమత,ఎం.కృష్ణ,బి.వెంకన్న,పి.దీన్ దయాల్రావు,సిహెచ్.శ్రీనాథ్ రెడ్డి,నవ్య, నరసింహారావు,సైదులు,నవీన్,ప్రమోద్‌కుమార్,శివకుమార్,పాండ ు,అనురాధ, నవీన్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం



● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మోత్కూర్

ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్‌కార్డులకు సంబంధించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కలబ్దిదారులకు అందజేస్తామని ఎమ్మెల్యే మందుల సామేల్, అన్నారు.మంగళవారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో నిర్వహించిన ప్రజాపాల గ్రామసభలో ఎమ్మెల్యేతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి వివిధ పథకాల క్రింద అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలో పరిశీలన నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తులు తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని భరోసా ఇచ్చారు.వ్యవసాయ సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా గుర్తించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందదన్నారు.. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారితో పాటు అర్హత కలిగి లబ్దిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామసభల ద్వారా ఆమోదించుకొని, అదనపు కుటుంబసభ్యులను చేరుస్తామన్నారు.అభ్యంతరాలు లేకుండా గ్రామసభ వీటికి ఆమోదం తెలిపింది.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యాదయ్య, తహసీల్దార్ రాం ప్రసాద్, సింగిల్ విండో చైర్మెన్ పేలాపూడి వెంకటేశ్వర్లు, స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి కళారూపాలు ప్రజల పక్షాన నిలిచే పోరాట ఆయుధాలు



● రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవ్వారి గోవర్ధన్

● పల్లివాడలో ప్రజానాట్యమండలి నాటక శిక్షణా తరగతులు

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజానాట్యమండలి కళారూపాలు ప్రజల పక్షాన నిత్యం పోరాడే పోరాట ఆయుధాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారి గోవర్ధన్ అన్నారు. మండలంలోని పల్లివాడ గ్రామంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రజానాట్యమండలి జిల్లా నాటక శిక్షణా తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ అలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజానాట్యమండలి గత కాలం నుండి కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. అదే స్ఫూర్తితో నేడు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల మీద, ప్రజలపై ప్రభుత్వాలు మోపే భారాల మీద గొర్రెలు తిరగబడతాయి అనే సాంఘిక నాటకాన్ని ప్రజానాట్యమండలి జిల్లా కళాకారులు అభ్యసించారని తెలిపారు.ఈ కళారూపాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రదర్శిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటెపాకశివకుమార్, వీర్లపల్లి ముత్యాలు, సీనియర్ కళాకారులు చింతల మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్, మేడి పృథ్వి, పుట్టల ఉదయ్ కుమార్, బర్రె మధు, మేడి వెంకటేష్, మేడిరాజు, ఎటెల్లి నరసింహ, భూపతి రాములు, నల్లమల్ల నరేష్, గొల్లపల్లి ప్రవీణ్, చాముండి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనపై ప్రజల్లో వీడని పలు అనుమానాలు

నవతెలంగాణ-మోటకొండూర్

గతంలో రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకున్న ప్రజల్లో పలు అనుమానాలు అయోమయానికి గురవుతున్నారు. ప్రస్తుతం విడుదల చేసిన దరఖాస్తుల జాబితాలో అర్హులు కాకుండా అనర్హుల పేర్లు రావడమేంటి? అని అనర్హులు అర్హులుగా రావడమేంటని విస్మయం వ్యక్తం చేస్తున్నారు కులగణనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న నిజమైన అర్హుల పేర్లు రాకపోవడంతో వారు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు.ప్రస్తుతం సర్వే చేస్తున్న అధికారులు ప్రజలకు ఎంత చెప్పినా వారి మాటల్ని విశ్వసించడం లేదు.గత ప్రభుత్వంలో ఇలాగే మొదటి విడత అని ఎన్నికల సమయంలో హడావుడి చేసి కొందరికే రేషన్‌కార్డులు మంజూరు చేసి చేతులు దులుపుకున్నారని ప్రభుత్వంపై అపనమ్మకంతో ఉన్నారు. దరఖాస్తుల లిస్టు వాళ్లే ఫైనల్ చేయటం ఏంటని ప్రశ్నిస్తున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు ఇస్తామని ప్రభుత్వం చెప్పినా ప్రజల అనుమానాలు మాత్రం అంతు చిక్కడం లేదు.మంగళవారం అమ్మనబోలు గ్రామంలో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులు అనర్హులుగా అనర్హులు అర్హులుగా పేర్కొనడమెంటని? ప్రశ్నించారు.

జాబితా ఫైనల్‌కాలేదు:ఎంపీఓ చంద్రశేఖర్

అర్హుల, అనర్హుల జాబితా ఇప్పుడే ఫైనల్ కాదు వెరిఫికేషన్ చేస్తున్నాం 26 వ తేదీన ఎవరు ఎంపికయ్యారనేది ఆ రోజు తెలుస్తుంది. ప్రస్తుతం చదివిన లిస్ట్ ఫైనల్ కాదు.అభ్యంతరాలు స్వీకరించి వెరిఫికేషన్ చేస్తాం.

బస్ సర్వీసును ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

● ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్



నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజా రవాణా ఆర్టీసీ బాధ్యతని,అందుకోసం ప్రజా రవాణా లక్ష్యంగా ఆర్టీసీ బస్సులను నడుపుతున్నామని సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సూర్యాపేట, తుంగతుర్తి వయా గొట్టిపర్తి మీదుగా హన్మకొండ వరకు నడపనున్న నూతన బస్సు సర్వీసులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తుంగతుర్తి నుండి నకిరేకల్ హైవే మీదుగా దిల్సుఖ్‌నగర్ వరకు బస్సు సర్వీసులను నడపనున్నట్లు తెలిపారు. ఈ బస్సు సర్వీస్ లను ప్రజలు వినియోగించుకుంటే మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేటకు వెళ్లకుండానే అర్వపల్లి మీదుగా హైదరాబాద్ మహా నగరానికి చేరుకోవచ్చని తెలిపారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

అర్వపల్లి: సూర్యాపేటడిపో తుంగతుర్తి మరియు అర్వపల్లి నుండి దిల్ సుఖ్ నగర్, హనుమకొండ పట్టణాలకు నూతన సర్వీస్‌లను ప్రారంభిస్తున్నామని సూర్యాపేట డిపో మేనేజర్ డి సురేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన నూతన సర్వీసులు ప్రారంభించి మాట్లాడారు. ఇట్టి సదావకాశాన్ని ప్రజలు వినియోగించుకోలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు బి.సైదులు, అర్వపల్లి తుంగతుర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మోదినిగూడెంలో రోడ్డు కోసం నిరసన



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మోదినిగూడెం గ్రామంలో ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయ గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పై నిర్వహించే గ్రామ సభకు ప్రజలు రాకుండా గ్రామపంచాయతీ గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలుగా గ్రామానికి రోడ్డు లేకపోవడం, గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నేటికీ పనులు ప్రారంభించకపోవడంతో అసహనానికి గురైన ప్రజలు గ్రామసభలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామసభ కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పగడాల సైదులు, మాజీ ఎంపీటీసీ దాసరి వీరార్జున్‌రెడ్డి, నాయకులు బీరవోలు శేఖర్‌రెడ్డి, చెట్టుపల్లి భాస్కర్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మోటార్ ఎలక్ట్రికల్ వైర్‌చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో తాను అనుకున్న పథకం ప్రకారంగా వ్యవసాయ భూముల వద్ద ఎలక్ట్రికల్ వైర్ చోరీలకు పాల్పడుతున్నా లావుడ్య తిరుమలేష్‌ను మంగళవారం నార్కట్‌పల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు డీఎస్పీ కె.శివరాంరెడ్డి వెల్లడించారు.లావుడ్య తిరుమలేష్ , తన స్నేహితులు అయిన సైదా, శ్రీను ఈనెల:15- రోజున సాయంత్రం 07:30 గంటలకి నార్కట్‌పల్లి నుండి ఏనుగులదోరికి వెళ్లేదారిలో నార్కట్‌పల్లి గ్రామ శివారులో సామ కొండల్‌రెడ్డి వ్యవసాయ పొలం వద్ద మోటార్ బోర్ వైరును కట్ చేసి చోరీకి యత్నించారు.మంగళవారం. ఉదయం సుమారు 10 గంటల ప్రాంతంలో విశ్వసనీయ సమాచారంతో నార్కట్ పల్లి పోలీసు వారు నార్కట్‌పల్లి బస్టాండ్ వద్దకు చేరుకున్నారు.అక్కడ అనుమానాస్పదంగా వున్న లావుడ్య తిరుమలేష్‌ను విచారించగా లావుడ్య తిరుమలేష్ ప్రస్తుత నివాసం బంజారాకాలనీ, హయాత్‌నగర్, రంగా రెడ్డి జిల్లా తనకు హైదరాబాద్‌లోని బొమ్మలగుడి వద్ద సైదా , శ్రీను పరిచయమయ్యారని చెప్పాడు. లావుడ్య తిరుమలేష్, తన స్నేహితులు అయిన సైదా, శ్రీను పట్ట పగలు రక్కీ చేసి వ్యవసాయ భూముల వద్ద ఎలక్ట్రికల్ వైర్ చోరీలకు పాల్పడినట్టు తెలిపాడు.ఈ నిందితులను పట్టుకోవడంలో నల్గొండ డీఎస్పీ .కె.శివరాంరెడ్డి పర్యవేక్షణలో నార్కట్ పల్లి సీఐ నాగరాజు ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతికుమార్, హెడ్ కానిస్టేబుల్ రాము, కానిస్టేబుల్ శివ శంకర్, గిరిబాబు, తిరుమల్, సత్యానారాయణ, అఖిల్, మహేశ్, సాయికుమార్ ఇతర సిబ్బంది సహకారంతో నిందితున్ని పట్టుకున్నారు.ప్రతిభకనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

గందరగోళంగా మారిన ప్రజాపాలన గ్రామసభ

నవతెలంగాణ-మోత్కూర్

దరఖాస్తులు పేరుతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తూ అధికారులు తప్పులతడకగా ఉన్నోనికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇస్తూ పేద ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందటం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహానికి గురయ్యారు.ఈ సందర్భంగా మోత్కూరు మండలం దాచారం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ దరఖాస్తులు తీసుకుంటున్నారే తప్ప పేదోడికి మాత్రం సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు.భూములు జాగలు ఉన్నవాళ్లకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయని, భూమిలేని నిరుపేదలకు పేర్లుఎందుకు రావని అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆశలు చూపి నిరాశలకు గురి చేస్తున్నారన్నారు. దాచారం గ్రామానికి చెందిన గౌరమ్మ చనిపోయి ఐదు సంవత్సరాల అయినప్పటికీ నేడు రేషన్ కార్డులో కుటుంబ యజమానిగా ఎలా చేరుస్తారని, గ్రామంలో కాకుండా హైదరాబాదులో ఉన్న వాళ్లకి డబుల్ బెడ్ రూమ్‌లో మంజూరైన, మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు ఎలా మంజూరు చేస్తారని అధికారులను నిలదీశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ యొక్క గ్రామసభల్లో గ్రామస్తులు మళ్లీ దరఖాస్తు చేసుకొని సంక్షేమపథకాలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు.

వ్యవసాయ యోగ్య భూములకే రైతుభరోసా

నవతెలంగాణ-మోతె

వ్యవసాయ యోగ్య భూములకే రైతుభరోసా అని మండల స్పెషల్ అధికారి సీతా రాములు నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. సందర్భంగా గతంలో సర్వేలో వచ్చిన వివరాలను గ్రామ సభకు వచ్చిన గ్రామస్తులకు చదివి వినిపించారు ఈ నెల 24వ తారీఖు వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రైతు బంధువు రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తుల ప్రక్రియ నేటితో ముగియ లేదని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రజలకు చెప్పారు ఇప్పటికి దరఖాస్తు చేసుకోకపోతే మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకో వచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జి కే గోపాలరావు క్లస్టర్ అధికారి అరుణ వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్ రెవిన్యూ శాఖ నుండి ఉపేంద్ర అంగన్వాడి టీచర్ సంధ్య ఆశ వర్కర్ జ్యోతి ఈబికే జి శ్రీలత పాల్గొన్నారు

గ్రామసభల్లో ఫిర్యాదుల వెల్లువ

నవతెలంగాణ-పాలకీడు

మండల పరిధిలోని అనేక గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో ప్రజల నుండి అధికారులకు అనేక ఫిర్యాదులు అందాయి. గత సంవత్సరకాలంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర సంక్షేమ పథకాలకు అనేకమార్లు దరఖాస్తు చేసుకున్న, తిరిగి నేడు దరఖాస్తులు అడగటం ఏంటని ప్రశ్నించారు. బొత్తల పాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకొచ్చారు. గ్రామసభలో చదివిన పేర్లు ఇంకా ఫైనల్ కాలేదని చెప్పడం లబ్ధిదారులను నిరాశపరిచిందన్నారు. గతంలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న తర్వాత, అధికారులు ఇంటింటికి వెళ్లి ఎంక్వయిరీ చేశారని, అయినా ఇంకా పేర్లు ఖరారు చేయకపోవడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు, ఉపాధి హామీ పథకం కార్డు కలిగి కనీసం 20 రోజులు పని దినాలు చేసి ఉండాలని నిబంధన ఆక్షేపనీయం అన్నారు. ఉపాధి హామీ పథకం కార్డు లేని వారు అనేకమంది పేదవారు, అసలు భూమిలేని వారు ఉన్నారని, వారి పరిస్థితి ఏంటని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సభలో ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులను, సమస్యలను ఉన్నతాధికారులు , ప్రభుత్వం దృష్టికి మండల అధికారులు తీసుకెళ్లి పరిష్కారం చూపాలని కోరారు.

ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనే ..

ఆశాలకు 18వేల కనీస వేతనం అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, లేదంటే ఆశాలు ఉధృత పోరాటాలకు సిద్ధమవుతారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పది కిలోమీటర్ల పాదయాత్రను ఆయన ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహా రిస్తుందన్నారు. తాము అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాల వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం రూ.18వేలకు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను విస్మరించిందన్నారు.సీఐటీయూ నాయకత్వంలో ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నత అధికారులకు ఎమ్మెల్యేలకు, మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినా సమస్యలను పరిష్కరించ లేదన్నారు. అందుకోసమే పోరాటాన్ని చేస్తున్నామని తెలిపారు. ఎన్‌హెచ్ఎంస్కీంలో భాగంగా 19 ఏండ్ల నుండి రాష్ట్రంలో ఆశాలు పని చేస్తున్నారన్నారు. వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు, రాత్రనకా పగలనకా ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరం ప్రజల ఆరోగ్య సేవలు అందిస్తూ డెలివరీల సందర్భంగా రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఉంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆశాలను ఎట్టి చేయించుకుంటుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు మాత్రం అమలు చేయలేదన్నారు. దీనివల్ల తెలంగాణలతో పాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశాలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనాకాలంలో ఆశల శ్రమను గుర్తించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లు గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించిందన్నారు..కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ వారి శ్రమను గుర్తించడానికి సిద్ధప డట్లేదన్నారు. పైగా ఎన్‌హెచ్ఎం స్కీంకు బడ్జెట్‌ను తగ్గిస్తుందని, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంఘం పెట్టుకునే హక్కు ..సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సలీమ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, మల్లు గౌతమ్‌రెడ్డి చింతపల్లి బయన్ననల్ల వెంకటయ్య ఏర్పుల యాదయ్య, జిల్లా నాయకులు పెంజెర్ల సైదులు,అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, భీమగాని గణేష్, ఆదిమల్ల సుధీర్, వరికుప్పల ముత్యాలు, ధనుంజయ్య, ఎల్లయ్య, రవీందర్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరమేశ్వరి, వెంకటమ్మ,నాయకురాల్లు టి.పార్వతమ్మ, టి.కల్పన, మల్లేశ్వరి, కే.స్వర్ణ ,ఎర్ర సౌజన్య, ఎస్.విజయకుమారి, ప్రేమలత, పి.రాధ, చింత వజ్రమ్మ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య స్ఫూర్తికి డీవైఎఫ్ఐ నిరంతర కృషి

- క్యాలెండర్ ఆవిష్కరించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



యువత కోసం, సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కల్గించేందుకు డీవైఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ స్టిక్కర్, క్యాలెండర్‌ను స్థానిక ఎంవిఎన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. యువత దేశ భవిష్యత్తుకి వెన్నెముకలాగా ఉంటారని, వారు సమాజంలో చైతన్యాన్ని వెలిగించాల్సిన బాధ్యత కలిగివున్నారని పేర్కొన్నారు. అలాగే, స్టిక్కర్ క్యాలెండర్ ద్వారా డీవైఎఫ్ఐ కార్యక్రమాలను ప్రజల మధ్య విస్తృతంగా చర్చకు తీసుకెళ్లాలని, యువతలో చైతన్యాన్ని కలిగించడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుందని చెప్పారు. సమాజంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించడంలో యువత కలిసికట్టుగా ముందుకు రావాలనే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిన్ల నవీన్, జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, జిల్లా గైడర్ జె.నరసింహారావు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఫిబ్రవరిలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా వర్కర్ల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో 10 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమోషన్ పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి కమిటీల సమస్యలను ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె నిర్వహించారు.అనంతరం హైదరాబాద్ కోటి లోని కమిషనర్ ఆఫీస్ ముందు వేలాదిమంది ఆశ వర్కర్లతో ధర్నా చేపట్టారు. హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు కొన్ని నిర్దిష్టమైనటువంటి హామీలు ఇవ్వడం జరిగిందని అన్నారు. పై హామీల్లో ప్రింటెడ్ రిజిస్టర్ స్యూటం డబ్బాలు మోయడం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు అని అన్నారు. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించి డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం పండుగ సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి అన్నారు. పారితోషకంలో సగం 2021 జులై నుండి డిసెంబర్ 6 వరకు 6 నెలల పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించాలి అలాగే 2022 లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులను కూడా చెల్లించలేదు అలాగే 2024 మార్చ్ వరకు పోలియో డబ్బులు చెల్లించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాలు పద్మ, విజయలక్ష్మి 100 మందితో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాపాలనలో సమగ్ర అభివృద్ధి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రజాపాలనలో సమగ్ర అభివృద్ధి, అర్హులైన.పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని భువనగిరి శాసనసభ్యులు కుంభంఅనిల్ కుమార్‌రెడ్డి అన్నారు మంగళవారం పోచంపల్లి మండలం జలాల్ పూర్, మెహర్‌నగర్, పోచంపల్లి మున్సిపాలిటీ 10వ వార్డులో గ్రామ సభలో భువనగిరి నియోజకవర్గంలో మొదటి గ్రామ సభలో అందరి సమక్షంలో పాల్గొని మాట్లాడారు. నేటి నుండి 24వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి ప్రజాపాలనలో నాడు రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏవిధంగా అయితే జరిగిందో నేడు ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి పేదవారికి మేలు చేసే కార్యక్రమం జరుగుతుందన్నారు. మొదటి దఫాలో 3500 ఇండ్లు అర్హులైన వారికి ఇస్తామన్నారు. లిస్ట్‌లో పేరు రాని వారు గ్రామసభలో మళ్లీ నేరుగా అప్లికేషన్లు ఇవ్వొచ్చని తెలిపారు. చౌటుప్పల్ ఆర్డీవో ఇన్‌చార్జి తలసిదార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశం, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ సామ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేశం కౌన్సిలర్లు మోటి రజితరాజు,భోగభానుమతివిష్ణు, మర్రి నర్సింహారెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

గిరిజన బాలికల హాస్టల్‌లో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని సింగన్న గూడెంలోని ప్రభుత్వ గిరిజన బాలికల హాస్టల్‌ను కలెక్టర్ హనుమంతరావు మంగళవారం తనిఖీ చేశారు.రిజిస్టర్లను స్టాక్‌ను పరిశీలించారు.

. పాలిటెక్నిక్ కళాశాల క్రీడలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఉమ్మడి నల్లగొండ జిల్లా పాలిటెక్నిక్ కళాశాల క్రీడలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ నాగార్జునసాగర్ వేదిక కానుందని నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో భాగస్వామ్యం కానున్నాయి అన్నారు. ఈ పోటీలు ఈ నెల 23 ,24వ తేదీలలో జరుగునున్నాయి. ఈ క్రీడా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ క్రీడా పోటీలకు సంబంధించి తగిన ఏర్పాట్లను పూర్తి చేసినట్టు తెలిపారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని మండల కాంగ్రెస్ నాయకులు యలగబోయిన మధు అన్నారు. మంగళవారం 11వ వార్డు మున్సిపాలిటీ పరిధిలోని రాయనిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని , గ్రామ ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. దామోదర్ రెడ్డి, వేనారెడ్డి ఆధ్వర్యంలో 11వ వార్డు అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలుగురు వెంకటేశం గౌడ్, వీరయ్య గౌడ్, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల ప్రతాపరెడ్డి, జంగిల్ సైదులు యాదవ్, పాల్గొన్నారు.

రసాబాసగా ప్రారంభమైన గ్రామసభలు

- అర్హులకు జాబితాలో పేరు లేదని లబ్దిదారుల ఆందోళన
- జాబితాలో పేరు లేకుంటే ఆందోళన వద్దు
- నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ది అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంతో ప్రజాపాలన గ్రామసభలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై జరిగిన సర్వే జాబితాలను ప్రకటించి ఆమోదించడం కోసం 21 నుంచి 24 వరకు జరుగుతున్న గ్రామసభలు మంగళవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. జాబితాల ప్రకటనలో నిజమైన లబ్దిదారుల ఎంపిక చేయలేద నీ లబ్దిదారులు గ్రామ సభల్లో ఆందోళన వ్యక్తం చేశారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఆయా కలెక్టర్లు గ్రామ సభలో పాల్గొని పర్యవేక్షించారు.నల్గొండ జిల్లా వ్యాప్తంగా 223 గ్రామసభలు, 48 మున్సిపల్ వార్డు సభలను నిర్వహించారు. నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉన్నాయని, 21వ తేదీన 223 గ్రామసభలు నిర్వహించాల్సి ఉండగా, 223 కు 223 నిర్వహించామని, అలాగే 182 మున్సిపల్ వార్డులు ఉండగా, 21న 48 వార్డు సభలు నిర్వహించాల్సి ఉండగా, 48 కి 48 నిర్వహించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు సూర్యాపేట జిల్లాలో మొదటిరోజు ఐదు మున్సిపాలిటీలో 36 వార్డుల్లో గ్రామ సభలు జరిగాయి అదే విధంగా 142 గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించారు.

రసాభాసగా ప్రారంభమైన గ్రామసభలు

నల్లగొండ మండలంలోని ముశంపల్లి,లో నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రాలేదని గ్రామసభలో లబ్దిదారులు అధికారులను నిలదీశారు.పానగల్ లో జరిగిన గ్రామసభలో లబ్దిదారులు పలుసమస్యలను కలెక్టర్ ఇలాత్రిపాఠి దృష్టికి తీసుకొచ్చారు. మర్రిగూడలో జరిగిన గ్రామసభలో లబ్దిదారుల జాబితా ప్రతులను గ్రామస్తులు చింపివేశారు.యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో గుర్రాలదండి గ్రామంలో దరఖాస్తులనుగ్రామపంచాయతీ కార్యాలయంలో రూ.5కు అమ్మడాన్ని నిలదీశారు. కాంగ్రెస్ లబ్దిదారుల పేర్లు మాత్రమే జాబితాలో ఉన్నాయని గ్రామస్తులు నిలదీశారు. మరోసారి గ్రామసభ నిర్వహించాలనిడిమాండ్ చేశారు.

జాబితాలో పేరు లేకుంటే ఆందోళన వద్దు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

జాబితాలలోని పేర్లపై తలెత్తుతున్న అయోమయాన్ని తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టతనిచ్చారు. ఆయా పథకాల కింద గతంలో చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా వచ్చిన జాబితాను మాత్రమే గ్రామసభలలో చదివి వినిపించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. జాబితాలో ఎవరి పేర్లయినా రానట్లయితే కంగారు పడాల్సిన అవసరం లేదని అందుకే రాష్ట్ర ప్రభుత్వం అలాంటివారి కోసం ప్రత్యేకంగా గ్రామసభలలోనే తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని, వెసులు బాటును కల్పించిందని తెలిపారు. ఒకవేళ గ్రామ సభలలో కూడా దరఖాస్తు సమర్పించలేకపోతే ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపాలిటీలలో అయితే మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ- సేవ కేంద్రాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు దరఖాస్తులను సమర్పి ంచవచ్చనిపునరుద్ఘాటించారు.

నల్లగొండ జిల్లాలో దరఖాస్తులు ఇలా..

ప్రజాపాలన గ్రామ సభలలో మొదటి రోజు నల్గొండ జిల్లాలో 223 గ్రామ సభలు,48 వార్డ్ సభలు నిర్వహించామని,రేషన్ కార్డులకు 10500,ఇందిరమ్మ ఇండ్లకు 8029 కొత్త దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు.

అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని, పట్టణంలో శాంతియుత వాతావరణంలో ప్రజలు మున్ముందు అందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని పదవి కాలం ముగింపు సందర్భంగా కౌన్సిలర్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీకి పెద్దఎత్తున నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. గతంలో సద్దల చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా నిర్మాణం చేసుకున్నామని, పుల్లారెడ్డి చెరువు వద్ద పనులు పూర్తి కాలేదని, అలాగే నల్లచెరువు వద్ద కూడ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేయడానికి సూర్యాపేట ఎమ్మెల్యే గా తనవంతు కృషి చేస్తానని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్మికులు, సిబ్బంది మెరుగైన పనితీరుతోనే మున్సిపాలిటీ కి జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి, పట్టణ అభివృద్ధి లో శాంతి భద్రతలను కాపాడడంలో సమన్వయంతో కలిసిమెలిసి పనిచేయాలని అన్నారు.



వాడివేడిగా మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం..

పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్‌లు ప్రశ్నించారు. బస్తీలలో నీటి సరఫరాను మెరుగు పరచాలని, పేదలు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు కౌన్సిలర్‌లు కమిషనర్ శ్రీనివాస్ దృష్టికి తీసుకుని వెళ్లారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, 42వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని, అనేక మార్లు కౌన్సిల్ సమావేశంలో చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.అనంతరం మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, ఫ్లోర్ లీడర్‌లు, కౌన్సిలర్‌లతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ పట్టణ కేంద్రంలో టీవీ ఏసీ జాక్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా విద్యుత్ కార్యాలయం ముందు మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. విద్యుత్ సంస్థలో ఆర్టిజెన్సును వెంటనే కన్వర్షన్ చేయాలన్నారు. ఆర్టిజన్ స్టాండింగ్ సర్వీస్ రూల్స్ రద్దుచేసి ఏపీఎస్సీబీ రూల్స్‌ను కన్వర్షన్ చేయాలి కోరారు ఈ కార్యక్రమంలో చైర్మెన్ ఆనంద్‌బాబు, పెరిక శేఖర్, మురళి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం

- సీనియర్ సివిల్ జడ్జి సురేష్

నవతెలంగాణ-కోదాడటౌన్

ఒత్తిడి నుంచి బయటపడేందుకు,మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే.సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ బర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలను అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తితో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. క్రీడలు ఐకమత్యం,స్నేహభావం పెంపొందించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు న్యాయవాదులు, సిబ్బంది క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే.మూర్తి, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి,ఉపాధ్యక్షులు గట్ల. నరసింహారావు, జనరల్ సెక్రటరీ చింతకుంట్ల. రామిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరు వెంకటేశ్వర్లు, గేమ్స్ సెక్రటరీ హేమలత, బాదే దుర్గ, దొడ్డ శ్రీధర్, ఈదుల కృష్ణయ్య, ఎండి రియాజ్, కోదండపాణి, మల్లికార్జునరావు, ఎండి నసీర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మద్దిరాల

అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. మంగళవారం రెడ్డిగూడెంలో ప్రారంభమైన గ్రామ ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై గ్రామ సభలో ప్రజలతో చర్చించారు. ప్రతి పేదవాడికి ఈ ప్రభుత్వంలో లబ్ది జరుగుతుందని అన్నారు. ఈ నెల 26న లబ్ధిదారులను ప్రకటిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగయ్య, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, ఏఓ అనీషా రూహి, మండల ఉద్యానవన శాఖ అధికారి ప్రణీత, ఏపీఓ గుండు వెంకన్న, కాంగ్రెస్ పార్టీల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, పచ్చిపాల వెంకన్న, కూజ ఎల్లేష్ నాయకులు దగ్గుల మల్లయ్య, బరపటి ఉపేందర్, నల్లాని సోమేశ్వరరావు, రెబ్బేని వెంకటయ్య, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే జీఓ విడుదల

నవతెలంగాణ-భువనగిరి

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెంచిన కూలిరేట్ల జి.ఓ ను విడుదల చేసిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం కూలి రేట్ల జీ.ఓను విడుదల చేసిన సందర్భంగా భువనగిరి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద కార్మికులు ఏఐటీయూసీ నాయకులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సివిల్ సప్లయి కమీషనర్ చౌహన్ కి సమ్మెకు సహకరించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డికి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్‌కు అధికారులకు, యాదాద్రి భువనగిరి జిల్లా లోని సిపిఐ, ఏఐటీయూసీ నాయకులకు మరియు ప్రింట్ /ఎలక్ట్రానిక్ మీడియాకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, సివిల్ సప్లయి హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముడుగుల స్వామి, ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ పాల్గొన్నారు.

పసుపు బోర్డు ఏర్పాటుతో రైతుల చిరకాల వాంఛ నెరవేరింది

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైతుల చిరకాల స్వప్నం 30ఏండ్లుగా రైతుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డు ఏర్పాటుతో నెరవేరిందని, యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ ఐటీ సోషల్ మీడియా విభాగం కోర్ కమిటీ సభ్యులు, బీర్కూరి ప్రదీప్ అన్నారు.పసుపుబోర్డు కొరకు అనునిత్యం పోరాటం చేసిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్‌ను మంగళవారం నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలబొకే అందజేశారు. రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బోర్డును అందించిన ప్రధాని మోడీ, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాధా మోహన్‌సింగ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు భువనగిరికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాక

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

నేడు యాదాద్రి లక్ష్మి నరసింహస్వామిని ఈనెల 22 బుధవారం ఉదయం 5.30 గంటలకు గిరి ప్రదక్షిణ దర్శనం చేసుకొని 9 గంటలకు భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొంటారని చౌటుప్పల్ మండలం నుంచి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బీఆర్ఎస్ యువజన విభాగం మునుగోడు నియోజకవర్గ నాయకులు ఉప్పు కృష్ణ తెలిపారు.ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

విరాళం అందజేత

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ రూ.30116లు విరాళాన్ని కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పందుల వెంకటేష్, పందుల నరసింహ, కొండ శీను, కొండ లింగస్వామి, బొంగు వెంకటేష్ ,పందుల నరేష్ ,పందుల జంగయ్య రాజు, నరసింహ,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకుల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

చెవిలో పువ్వుతో రాజపేట మండల రైతు జేఏసీ నిరసన

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని రైతులు జేఏసీ ఆధ్వర్యంలో చెవిలో పువ్వులు పెట్టుకొని నాలుగో రోజు మంగళవారం చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.రాజపేట మండలానికి 15 ప్యాకేజీ ద్వారా నీళ్ల చెరువులని నింపాలని రైతులు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజపేట మండలం రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ మాట్లాడుతూ తాగు జలాలు అందే వరకు రైతు ఉద్యమం ఆగదన్నారు.ఈ కార్యక్రమంలో చిగుళ్ల బీరప్ప చలమల్లపల్లి లక్ష్మణ్ మోతే మల్లయ్య మోతే మహేష్ వాన రాశి ఆంజనేయులు వానరాశి యాదగిరి ఎర్రగోగుల వినోదు కూతురు లింగం లింగాల పెద్దలు లింగాల సైదా రాములు పంది రాజు కుమ్మరి శ్రీను చింతల దేవదాసు కాకల్ల కమలాకరు ఎర్రవోకుల మల్లయ్య కాగల మల్లేశం నాగపురి పుల్లయ్య గుమ్మడి మల్లేశం అనేకమంది రైతులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గొడుగు రాజు, జన్నెపల్లి రవీందర్‌రెడ్డి,రెడ్డబోయిన రాజు, బాలరాజురెడ్డి,గొడుగు లచ్చయ్య, మోర చంద్రయ్య ,రామచంద్రం, బాలరాజు, సుధాకర్, పెద్దకిష్టయ్య, రాజు, ఐలయ్య, రవి, రామచంద్రం పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

శ్రీ కోదండరామచంద్రస్వామి ఆలయానికి నాలుగు లక్షలు విరాళం అగు కంచుమర్తి మనీ సునీత దంపతులు మంగళవారం అందజేశారు.



మండల ంలోని చీకటిమామిడి గ్రామంలో శ్రీ కోదండరామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధి కోసం విరాళం అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ కట్ట రాజుగౌడ్, తిరుమలనాథ ఆలయ చైర్మెన్ రాగుల బలరాం,నాయకులు గొడుగు చంద్రమౌళి, రంగారామగౌడ్, శంకర్‌నాయక్,రాజుయాదవ్, నరసింహగౌడ్, పాల్గొన్నారు.

63 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని శివన్నగూడ గ్రామంలో రైతులు లోవోల్టేజి కరెంటుతో బాధపడుతున్నారన్న విషయాన్ని గ్రామానికి చెందిన శ్రీ నీలకంఠ రామస్వామి దేవస్థానం చైర్మెన్ రాపోలు యాదగిరి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో మంగళవారం ఎమ్మెల్యే ఆదేశానుసారం విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు, అదేవిధంగా దేవస్థాన చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ వంశీకృష్ణ, లైన్మెన్ అమరేందర్, విద్యుత్ సిబ్బంది బొమ్మగోని మహేష్, జింకల వెంకన్న, రైతులు కంబాలపల్లి రాజేశ్వర్ రెడ్డి, పుండరీకం రెడ్డి, గుణగోని నాగేష్, నరసింహ, దాసరి శ్రీకాంత్, బర్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- **బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్**

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చి సంవత్సరం ప్రకటనలతో కాలయాపన చేస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, తెల్ల రేషన్ కార్డులు అంటూ



తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి గ్రామ సభల పేరుతో ప్రభుత్వం ముందుకు వస్తుందన్నారు. ప్రతి ఇంటికి రూ.2500, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, 6 గ్యారంటీలను పూర్తిగా అమలు చేసి, స్థానిక ఎన్నికల్లో దిగాలన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలకు ఫీజురీయింబర్స్‌మెంట్ కాలేజీలు మూసేసినగానీ ప్రభుత్వానికి చలనం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన సమాధానం రాబోయే స్థానికఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

నవ తెలంగాణ-మిర్యాలగూడ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తరువాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో బీసీలు రాజకీయంగా ఎదగాలని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తరువాత బీసీ రిజర్వేషన్లపై పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వకపోవడం వల్ల గ్రామపంచాయతీల్లో, వార్డు ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న బీసీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ చేపడతామని, ఎమ్మెల్యే కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.



శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో డాకు నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుల మతాలకు, పార్టీలకు అతీతంగా శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతులను ఇచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ వార్డ్ నెంబర్ శేఖర్ యాదవ్, గంట శ్రీను, మల్లేష్, దాసు, లింగం, భరత్, సాయి, సురేష్ ,అనిల్, నాని, కిరణ్, శంకర్, బన్నీ, యాదయ్య, జనార్ధన్ ఉన్నారు.

రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ పట్టణ కేంద్రంలో టీవీ ఏసీ జాక్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా విద్యుత్ కార్యాలయం ముందు మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. విద్యుత్ సంస్థలో ఆర్టిజెన్సును వెంటనే కన్వర్షన్ చేయాలన్నారు.ఆర్టిజన్ స్టాండింగ్ సర్వీస్ రూల్స్ రద్దుచేసి ఏపీ ఎస్సీబీ రూల్స్ ను కన్వర్షన్ చేయాలి కోరారు ఈ కార్యక్రమంలో చైర్మెన్ ఆనంద్‌బాబు, పెరిక శేఖర్, మురళి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి'

నవతెలంగాణ -పెద్దవూర

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా అధికారులు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించనున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథ కాలు ప్రతి పేదవాడి గడపకు అందేలా చూడాలని కోరారు. ఎంపిక ప్రక్రియలో రాజకీయనాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియజరగాలని ఆదేశించారు. రాజకీయాలు కుల, మతాలకతీతంగా ప్రతి నిరుపేదకు పథకం ద్వారా లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధీర్ కుమార్, కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డీ, పంకజ్ రెడ్డీ, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

మొదటి రోజు 7 పంచాయతీలలో గ్రామసభలు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంలో 26 గ్రామ పంచాయతీలలో మంగళవారం కొత్తలూరు, శిరసనగండ్ల, బసిరెడ్డిపల్లి, బట్టుగూడెం, జయరాం తండా, పాల్తీ తండా, పర్వేదుల పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. మండలంలో అధికారులను 4 టీంలుతో గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈ గ్రామ సభలను పెద్దవూర ఎస్ఐ వీరబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి గొడవలు జరుగకుండా అధికారులకు సహకరించాలని కోరారు. ఈ గ్రామ సభలోలో రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలపై గ్రామ సభ ల లో చర్చ జరుగుతుందని, లబ్ధిదారులనుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీలపావని,ఎంపీడీఓ సుధీర్ కుమార్, ఆర్ డబ్ల్యూ ఏఈ దీక్షిత్ కుమార్, సూపరిండెంట్ హఫీజ్ ఖాన్, ఏఓ సందీప్ కుమార్, ఏఎంఆర్పీ ఏఈఈ మల్లయ్య, కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డీ, పంకజ్ రెడ్డీ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం: పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తనపై గ్రామానికి చెందిన కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మండలంలోని అవంతీపురం పంచాయతీ కార్యదర్శి సోమిడి గాయత్రి అన్నారు. మంగళవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ తాను గత రెండు సంవత్సరాలుగా అవంతీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. ట్రాక్టర్, ట్రాలీ ట్యాంకర్ రిజిస్ట్రేషన్‌కు డబ్బులు డ్రా చేశానని, గ్రామపంచాయతీ పరిధి మొత్తం సర్వే నెం.628లో ప్రభుత్వ భూమి ఉందని. 2015-16 రివిజన్ రికార్డ్ ప్రకారం మాత్రమే రికార్డు మెయింటేన్ చేయడం జరుగుతందని అన్నారు. రికార్డు మార్చడానికి, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, మ్యారేజ్ సర్టిఫికెట్స్ ఇవ్వడానికి తానుడబ్బులు తీసుకుంటున్నానన్న ఆరోపణలు నిజం కాదన్నారు. గ్రామ మాజీ ప్రజాప్రతినిధులకు సంబంధించిన వారు చెప్పిన విధంగా వ్యవహరించడం లేదని, వారి సొంత ఖాళీ భూములను రికార్డుల్లో నమోదు చేయలేదని తనను వ్యక్తిగతంగా, మానసికంగా వేధిస్తున్నారని చెప్పారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయించి సస్పెండ్ చేయిస్తామని, ఇక్కడి నుంచి దూర ప్రాంతాలకు బదిలీ చేయిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. మహిళా ఉద్యోగిని అని చూడకుండా వాట్సాప్ గ్రూపుల్లో తనపై పోస్టులు అవమానకరంగా పెడుతున్నారని, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలకు విచారణకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

భూ నిర్వాసితులకు ఆత్మీయ భరోసా అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభకు హాజరైన స్పెషల్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏవో హేమలత,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు,బేత వెంకటేష్ యాదవ్,వడ్డే ముత్యాలు,ఆయా గ్రామాల భూ నిర్వాసితులు, తదితరులు,పాల్గొన్నారు.

లబ్దిదారుల ఎంపిక పట్ల అసంతృప్తి

నవతెలంగాణ-త్రిపురారం

తెలంగాణ ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన గ్రామ సభల్లో కొంత గందరగోళం నెలకొంది. మండల పరిధిలో త్రిపురారం, కాపువారి గూడెం, అన్నారం, బడాయి గడ్డ, వస్త్రంతండా, బృందావనపురం, అప్పలమ్మ గూడెం, గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించిన అధికారులు ఈ సభల్లో రేషన్ కార్డులు రాని వారు కొంత గందరగోలానికు గురయ్యారు. త్రిపురారం గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఎంపికైన వారు ఐదుగురు మాత్రమే అని ప్రకటన చేయగా అక్కడ ఉన్న ప్రజలు గొడవకు దిగారు. ఇంతపెద్ద గ్రామాల్లో భూమి లేని రైతులు కేవలం ఐదుగురు ఉన్నారా అని అధికారులను నిలదీశారు. కొన్ని గ్రామాల్లో తూతూ మంత్రంగా గ్రామ సభ లు నిర్వహించారు.అని ప్రజలు అనుకుంటున్నారు. గ్రామ సభ లో ఎంపిడిఓ విజయకుమారి మాట్లాడుతూ అన్ని పథకాలకు అర్హులు ఉంటే ఇంకా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. మండలం పరిధిలో 8 గ్రామాల్లో నేడు వచ్చిన దరఖాస్తులు వివరాలను ఎంపీడీవో వెల్లడించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందజేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో అక్కంపల్లి, చిత్తాపురం, దుప్పెల్లి, ఏదుళ్లగూడెం, గోకారం, గోల్నే పల్లి, కంచనపల్లి నరసాయగూడెంలలో గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని అక్కంపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక ఇటీవల అధికారులు నిర్వహించారన్నారు.సంక్షేమ పథకాలు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందజేస్తామని తెలిపారు.అధికారుల వద్ద ఉన్న లిస్టులో పేర్లు లేనివారు అధైర్యపడవద్దన్నారు.గ్రామసభలలో పేర్లు నమోదు చేయించుకోవాలని, అందుబాటులో లేనివారు ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలలో పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల పంపిణీ నిరంతర ప్రక్రియగా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాలలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి అంజనీదేవి, ఎంపీఓ కేదారీశ్వర్, ఆర్ఐలు మనోహర్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: ప్రభుత్వ పథకాలాన్ని అర్హులైన పేదలకు అందించాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి .శ్రీనివాసచారి,సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని చిమిరాల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అధికారులు నిలదీశారు.రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు ఇచ్చే విషయంలో అనుసరించే విధి విధానాలు గ్రామ ప్రజలకు లబ్దిదారులకు సభలో స్పష్టంగా అర్థమయ్యే విధంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లు అధికారులు చదువుతున్న జాబితాలో లేకపోవడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మల్లెపల్లి లలిత,మండల కమిటీ సభ్యులు సురవి కృష్ణమూర్తి,గ్రామ కార్యదర్శి ధవళ జంగయ్య,శాఖ కార్యదర్శి సురవి కిరణ్, నాయకులు సర్కంటి మ హేందర్‌రెడ్డి,ఆరుట్ల రాజు,మనలోజు విశ్వనాథం,ఆరుట్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

నవతెలంగాణ-చండూరు

పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని, జెడ్‌పిహెచ్‌ఎస్ తుక్కుగూడ హెడ్మాస్టర్ రాములుపై మూకదాడికి పాల్పడ్డ ఉన్మాదులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు చండూరు మండలంలో మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో బంగారిగడ్డ, బోడంగిపర్తిలో ఈ నిరసనల్లో నిరసన తెలిపారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామలింగయ్య మాట్లాడుతూ మూకదాడికి పాల్పడ్డ వ్యక్తులను నెలరోజులు గడుస్తున్నా అరెస్టు చేయకపోవడం అన్యాయమని, పాఠశాలల్లో పని ప్రదేశాల్లో ఉపాధ్యాయులకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ చండూరు మండల ప్రధాన కార్యదర్శి పి గంగాధర్, జిల్లా అకాడమిక్ కమిటీ సభ్యులు బి.నర్సింహచారి, మండల సోషల్ మీడియా కన్వీనర్ పి నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజమైన లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు విఫలం

నవతెలంగాణ-చండూరు

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఏర్పాటు చేసిన వార్డు సభలో నిజమైన లబ్దిదారులను గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారని బీజేపీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆరోపించారు. మంగళవారం మున్సిపల్ పట్టణంలో పలుచోట్ల ప్రజాపాలన వార్డుసభలను పరిశీలించి ఆయన మాట్లాడారు.మున్సిపల్ పట్టణంలో వార్డు సభలు జరుగుతున్నా యన్నారు.వార్డులలో ముందస్తు సమాచారం లేదన్నారు.నిజమైన లబ్ధిదారులను గుర్తించడం లేదన్నారు.దీంతో పలుచోట్ల గొడవలు జరిగి లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంద్రమ్మ ఇల్లు, రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొంతమంది అర్హత కలిగిన లబ్దిదారుల పేర్లు రానప్పటికీ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

సీపీఎస్ విధానాన్ని చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన హామీ ప్రకారము సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం మిర్యాలగూడలో వివిధ ఉపాధ్యాయ, అధ్యాపకులను కలిసి ఓట్లను అభ్యర్థించినారు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మంత్రుల కమిటీని వేసినా ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. టీచర్లు తమ అవసరాల కోసం పెట్టుకున్న జిపిఎఫ్, జిఐఎస్ లోన్లు , సరెండర్ లీవులు బిల్లులు గత ఏడాది నుంచి పెండింగ్లో ఉన్నవి, పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ పన్నాల గోపాల్ రెడ్డికి టిజిఎస్ పార్టీ నల్గొండ జిల్లా పూర్తి మద్దతు తెలియజేస్తుందన్నారు. విద్యార్థి దశ నుండి ఉపాధ్యాయ ఉద్యమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందినప్పటికీ విద్యారంగా సమస్యల పట్ల స్పందిస్తూ పనిచేస్తున్నారు. ప్రశ్నించే గొంతుకు అయిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు పన్నాల గోపాల్ రెడ్డిని అధ్యాపక, ఉపాధ్యాయులు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లావూరి క్రాంతి కుమార్. సత్య ప్రకాష్ నాయుడు, పి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-మునగాల

ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు కౌలురైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ సభల్లో కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా అందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఏరియాలో 2011లోనే కౌలు దారి రైతులచట్టం తేవటం జరిగిందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయలేమని అసలు రాష్ట్రంలో కౌలు దారు లేరని శాసన సభ పక్షంగా ప్రకటించారని తెలిపారు. చివరకు పహాని రికార్డు నుంచి కౌలుదారుల కాలం తొలగించినారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కౌలు రైతులను గుర్తిస్తా మని వారికి కూడా రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బూర్గు కృష్ణారెడ్డి**

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



ప్రజాపాలన గ్రామసభలలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని,ప్రభుత్వ పథకాల అమలలో కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉండకూడదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామంలో స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో మందోల్లగూడెం,సింగరాయ చెరువు,తూర్పుగూడెం గ్రామాలలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, రాగీర్ కిష్టయ్యతో కలిసి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలపేరుతో ప్రభుత్వ పథకాలను పేదలకు అందించాలని, ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటు చేస్తున్నారన్నారు.పజాపాలనలో అర్హులైన వారికి ఇండ్లు ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు, రైతుబంధు,రైతు భరోసా మొదలగు అంశాలు అమలు అయ్యే విధంగా బాధ్యత తీసుకోవాలని వారు అన్నారు.అదేవిధంగా గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల జోక్యం పెరిగి అర్హులకు కాకుండా ఇస్తానుసారంగా ప్రభుత్వ పథకాల అమలును ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.దీనిపై కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉండకుండా చూడాలన్నారు.స్థానికంగా కుక్కలు కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని,గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, బొమ్మలకుంట నుండి సింగరాయ చెరువులకు కాల్వ వెడల్పు చేయాలని కోరారు. మందోల్లగూడెం పాఠశాల నుండి పర్యబాయి వరకు బ్యూటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బీసీ కమ్యూనిటీ హాల్‌కు నిధులు కేటాయించి భవనాన్ని పూర్తి చేయాలని,నీల అంజయ్య ఇంటి నుండి పెద్ద కొండూరు వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని, ఎన్‌జిఆర్ఐ కుంట నుండి బీరప్ప కుంట వరకు పిల్ల కాలువ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.మందోళ్లగూడెం ప్రైమరీ పాఠశాలలో వంటగది నిర్మించాలని,స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బోరెం నర్సిరెడ్డి మందోల్లగూడెం శాఖ కార్యదర్శి కొండ శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క సంజీవరెడ్డి,చింతల సుదర్శన్,తడక మోహన్,పొట్ట శ్రీను,మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, నాయకులు ఇట్టబోయిన శేఖర్,చిర్క అలివేలు సప్పిడి రాఘవరెడ్డి,మంద బుచ్చిరెడ్డి కస్తూరి లింగస్వామి కొండే నరసింహ, యాట బాలరాజు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి,పాపగల శంకరయ్య, యాటముత్యాలు, వల్లూరి వెంకటేశం,కూరెల్ల నర్సిరెడ్డి,సప్పిడి నరేందర్ రెడ్డి,నీల అంజయ్య,పాపగళ్ళ లింగస్వామి ,కొండే స్వరాజ్యం,శివ,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అపార్ ఐడీని జనరేట్ చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఆయా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఉపయోగపడే విద్యార్థుల అపార్ ఐడిని జనరేట్ చేయాలని మండల విద్యాధికారి ఆర్.నాగేశ్వరరావు నాయక్ అన్నారు. మంగళవారం కొండ మల్లేపల్లి పట్టణంలోని తన కార్యాలయంలో మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల, రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాలల హెచ్ ఎంలకు, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అపార్ ఐడి ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థుల రికార్డులోని వివరాలు, ఆధార్ కార్డు లోని వివరాలు రెండు ఒకేలా ఉండేలా చూసుకొని ధృవీకరించి విద్యార్థిని తల్లిదండ్రుల నుంచి అంగీకార పత్రాలను తీసుకొని అపార్ ఐడి తప్పనిసరిగా జనరేట్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారం శివకుమార్, జమీన్, హుస్సేన్, దారం శ్రీనివాస్, స్వాతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆందోళన చెందొద్దు

- **అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

నవతెలంగాణ-రామన్నపేట

అర్హులైన లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని అదనపు కలెక్టర్(రెవెన్యూ) వీరారెడ్డి తెలిపారు. మండలంలోని బోగారం, వలిగొండ మండలంలోని అక్కంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలలో ఆయన మాట్లాడారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయన్నారు. అర్హులను గుర్తిం చేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు.వ్యవసాయ యోగ్యమైన భూములకు పెట్టుబడి సాయం కింద 12 వేల రూపాయలు అందుతుందన్నారు.వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలలో అందరి సమక్షంలో చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ గాలయ్య, మండల ప్రత్యేక అధికారులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం

నవతెలంగాణ-వేములపల్లి

సంక్షేమ పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారులకు వా అన్యాయం జరుగుతుందని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని బుగ్గ బాయ్ గూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం లేదన్నారు. ఎంపిక చేయడంలో అధికారులు పారదర్శకత చూపడం లేదన్నారు. అధికారులు, అధికార పార్టీ నాయకులు ఇస్టా రాజ్యంగా వ్యవహరి స్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నిరుపేదలకు అందివ్వకుండా భూస్వాములకి, ప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి 140 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు చెబుతున్నారని, లబ్ధిదారులను ఎంపికలు సరిగా లేవని ఆరోపించారు. సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికే అందేలా చూడాలని, లబ్దిదారుల పేర్లను పునః పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన యాదయ్య మణిదీప్, పుట్ట జానయ్య, పుట్ట వెంకన్న, మోదుగు శైలజ, అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారందరికీ అందించడమే ప్రభుత్వం బాధ్యతని నల్లగొండ జిల్లా ఎడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పరిధిలో ప్రారంభమైన వార్డు సభల రికార్డులను నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నామని ఈ సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలాంటి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి వివరాలు చదివి గ్రామసభలో తీర్మానం తీసుకుంటారన్నారు.గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన వివరాలను ఆయా వార్డులలో నిర్వహించిన సభలో తెలియజేశారు.దరఖాస్తు చేసుకొని వారు ఈ వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం నిరంతర ప్రక్రియ అన్నారు. మంగళవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో ఒకటవ, ఐదవ, పదవ వార్డులలో వార్డు సభలను నిర్వహించామన్నారు. ఆయనతోపాటు నందికొండ మున్సిపల్ కమిషనర్ శ్రీను తదితరులు ఉన్నారు.

తిరుమలగిరిసాగర్ పైలట్ ప్రాజెక్టుపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ధరణిలోని లోపాలను సరిదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతిలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన మండలానికి సంబంధించి భూమి పట్టాల పంపిణీ విషయంలో మంగళవారం నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్యే,ఎంపీలతో, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో సమీక్షలు నిర్వహించిన జిల్లా యంత్రాంగం భూమి పట్టాల పంపిణీ విషయంలో చివరిదశకు చేరుకున్నట్లు తెలుస్తుంది. ఈ సమావేశంలో మాజీ సీఎల్పీ నేత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి, కర్నాటి లింగారెడ్డిలతోపాటు, డి ఎఫ్ఓ రాజశేఖర్, ఎఫ్‌డిఓ సంగీత,ఎఫ్ ఆర్ ఓ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

సాగర్‌లో ప్రారంభమైన వార్డు సభలు

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీలో మంగళవారం ప్రారంభ మయ్యాయి. మొదటి రోజు మున్సిపాలిటీ పరిధిలోని 1వ, 5వ, 10వ వార్డులో వార్డు సభలను మున్సిపల్ కమిషనర్ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. నిర్వహించిన వార్డు సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు గాను గతంలో దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించి నివేదికను వార్డు సభలో చదివి వినిపించారు. నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు. మంగళవారం నిర్వహించిన వార్డు సభలలో మొత్తం 180 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సభలలో స్పెషల్ ఆఫీసర్ ముక్తార్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.